

పాతాళంలో ఉన్నా సరే పట్టుకొస్తాం: అమిత్ షా


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




ఓట్ల చోరీ మాని.. చేతనైతే అభివృద్ధి చేయండి


సంపుటి : 03 సంచిక : 277 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 19-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## హైడ్రామా: గాజా ప్లాన్‌కు భద్రతా మండలి ఆమోదం



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు మండలి మద్దతు తెలిపింది.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన గాజా శాంతి ప్రణాళికకు మండలి మద్దతు తెలిపింది. మొత్తం 20 అంశాలుగా రూపొందించిన మిగతా 2లో

## హసీనాకు మరణశిక్షతో మరోసారి భగ్గుమన్న బంగ్లాదేశ్.. తాజా అల్లర్లలో ఇద్దరు మృతి



పొరుగుదేశం బంగ్లాదేశ్ లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లా ప్రత్యేక ట్రిబ్యునల్ మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే.

పొరుగుదేశం బంగ్లాదేశ్ లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లా ప్రత్యేక ట్రిబ్యునల్ మరణశిక్ష విధిస్తూ మిగతా 2లో

## ‘చంద్రబాబు ఎప్పుడూ ప్రభుత్వ రంగానికి వ్యతిరేకమే’



- విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- చంద్రబాబు ఎప్పుడూ ప్రభుత్వ రంగానికి వ్యతిరేకమనే విషయం మరోసారి రుజువైందన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఎప్పుడూ మిగతా 2లో

ఆర్జే గ్రూప్ టర్నోవర్ రూ.90,000 కోట్లు

ప్రభుత్వ పాలసీల్లో భాగంగానే రాయితీలు

జగన్ పత్రికలో తప్పుడు రాతలు: ప్రభుత్వం

ప్రత్యేక పూజా కార్యక్రమంలో నారా వారి ఫ్యామిలీ...

పవిత్ర కార్తిక మాసంలో సీఎం చంద్రబాబు కుటుంబం ప్రత్యేక పూజలు

కార్తిక చివరి నాడు రుద్రాభిషేకం నిర్వహణ

కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రహ్మణి, దేవాన్ష్

రాష్ట్ర శ్రేయస్సు, ప్రజల సంతోషం కోసం ప్రార్థించానని లోకేశ్ వెల్లడి

రాష్ట్రానికి పెట్టుబడులతో కంపెనీలు వస్తుండటంపై మాజీ సీఎం జగన్ ఓర్వలేకపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దుయ్యబట్టింది.

వోల్ట్ సన్ ల్యాబ్‌కు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించడాన్ని తప్పుపడుతూ జగన్ పత్రికలో రాసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుంటే, వాటిని అడ్డుకునేలా కుట్రల పార్టీ వైసీపీ కుట్రలు కొనసాగిస్తూనే ఉందని ప్రభుత్వం ఒక ప్రకటనలో విమర్శించింది.

### పెట్టుబడులు రాకుండా

# జగన్ కుట్రలు

**వోల్ట్ సన్ అనామక కంపెనీ కాదు**

**ఆర్జే కార్ప్ గ్రూప్‌లో ఇదీ ఓ భాగం**



వోల్ట్ సన్ ల్యాబ్‌కు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించడాన్ని తప్పుపడుతూ జగన్ పత్రికలో రాసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

రాష్ట్రానికి పెట్టుబడులతో కంపెనీలు వస్తుండటంపై మాజీ సీఎం జగన్ ఓర్వలేకపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మిగతా 2లో

## సొంత ఇల్లు నిర్మాణం కోసం ఇలా చేయండి



- సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారికి శుభవార్త
- పీఎం ఆవాస్ యోజన కింద రూ. 2.5 లక్షల ఆర్థిక సాయం
- గ్రామ, వార్డు సచివాలయాల్లో వివరాల నమోదుకు అవకాశం
- నవంబర్ 30వ తేదీని తుది గడువుగా నిర్దేశం
- సీఎం చంద్రబాబు సంకల్పాన్ని నెరవేరుస్తున్నామన్న రఘురామ మిగతా 2లో

### ఖమ్మం జిల్లాలో జరగాల్సిన స్థాయిలో

# అభివృద్ధి జరగలేదు

కాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతోంది: కవిత

ఖమ్మం జిల్లాలో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

జాగృతి జనం బాట రెండు రోజుల పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

ఆనాడు పెద్దలు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.



ఖమ్మం జిల్లాలో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జాగృతి జనం బాట రెండు రోజుల పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆనాడు పెద్దలు మిగతా 2లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో ఇన్‌టిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ స్థాపనకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది

ఈ సందర్భంగా BRAOU ను ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఒప్పందంతో బోధన, అభ్యాసం, పరిశోధనా రంగాల్లో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టేందుకు iDEA అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేయనుంది.

టెక్నాలజీ ఆధారిత నాణ్యమైన విద్యను అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని BRAOU ప్రతినిధులు తెలిపారు.

తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడమే కాక అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని COL అధ్యక్షుడు & CEO పీటర్ స్కాట్‌కు ముఖ్యమంత్రి వివరించారు.

### విద్యావ్యవస్థలో మార్పులకు

# ప్రభుత్వం సిద్ధం

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో COL ఒప్పందం**

**రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశాభివృద్ధి మరింత వేగం**

**డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు**

**వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో ఇన్‌టిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ స్థాపనకు సంబంధించిన అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా మిగతా 2లో

## కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవు



- కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు.
- గెలిచినా, ఓడినా, అధికారంలో ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ అని అభివర్ణించారు.
- జూబ్లీహిల్స్‌లో ఆరు నెలల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల కార్యాచరణ ప్రారంభించాయన్నారు.

కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు. గెలిచినా, ఓడినా, అధికారంలో ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న మిగతా 2లో

## రైతుల బాధ వర్ణనాతీతం



- మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతం అని ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా అన్నారు.
- రైతుల పక్షాన ఆమె మాట్లాడుతూ పత్తి మొక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించడం లేదన్నారు.

మొంథా తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతం మిగతా 2లో

### వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు

## ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారు.

**ఇది అక్రమ అరెస్ట్ అంటూ మండిపడ్డ అంబటి రాంబాబు**

వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్..

అంబటి రాంబాబు ఫైర్

హైదరాబాద్‌లోని నివాసంలో వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు

నోటీసులు ఇవ్వలేదంటూ కుటుంబ సభ్యుల ఆందోళన



వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి మిగతా 2లో

### భాగస్వామ్య సదస్సుతో ఏపీకి

## రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

**వైసీపీ నాయకత్వానికి సవాల్ విసిరిన గంటా**

ఒక్క ప్రాజెక్టు తెచ్చినట్టు నిరూపించినా రాజీనామా

చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ వల్లే పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్న గంటా

జగన్ హయాంలో ఫేక్ ప్రతినిధులతో సదస్సు అంటూ విమర్శ



వైసీపీ తన ఐదేళ్ల పాలనలో మొదలుపెట్టి, పూర్తి చేసి, ప్రారంభించిన ఒక్క ప్రాజెక్టును చూపించినా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని మిగతా 2లో

## హైడ్రామా: గాజా ప్లాన్‌కు భద్రతా మండలి ఆమోదం

ఈ ప్రణాళికలో అంతర్జాతీయ బలగాల నియోగం, యుద్ధ విరామం, పునర్నిర్మాణం, పాలనకు మార్గదర్శకాలు ఉన్నాయి.స్థానిక కాలమానం ప్రకారం.. సోమవారం జరిగిన ఓటింగ్‌లో అమెరికా, యూకే, ఫ్రాన్స్, సోమాలియా సహా మొత్తం 13 దేశాలు మద్దతు తెలిపాయి. వీటో అధికారం ఉన్న రష్యా, చైనా తటస్థంగా నిలిచాయి. గత నెలలో యుద్ధ విరామం, బందీల విడుదల ఒప్పందంతో ప్రణాళిక మొదటి దశను అమలు చేసిన సంగతి తెలిసిందే. బోర్డ్ ఆఫ్ పీస్ అనే తాత్కాలిక సంస్థను ఏర్పాటు చేసి.. గాజా పునర్నిర్మాణాన్ని పర్యవేక్షించాలన్నది గాజా ప్లాన్ ఉద్దేశం. అంతేకాదు.. అంతర్జాతీయ స్థిరీకరణ బలగాలు.. అంటే ఐక్యరాజ్యసమితి లేదంటే అంతర్జాతీయ సమాజం ఆధ్వర్యంలో ఏర్పడే బలగాలు మోహరిస్తారు. గాజాలో శాంతి స్థాపన, భద్రత కల్పన, యుద్ధ విరామం అమలు, పునర్నిర్మాణానికి ఈ బలగాలు సహకారం అందించనున్నాయి.

## హసీనాకు మరణశిక్షతో మరోసారి భగ్గుమన్న బంగ్లాదేశ్.. తాజా అల్లర్లలో ఇద్దరు మృతి

సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో బంగ్లాలో అల్లర్లు చెలరేగాయి. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా హసీనా మద్దతుదారులు, అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. వారి ఆందోళనలతో బంగ్లాలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ అవామీలీగ్ పార్టీ రెండు రోజులపాటు దేశవ్యాప్తంగా బంద్ ప్రకటించింది. దీంతో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఢాకా సహా ఇతర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు నిరసనకారులు ఢాకాలోని అనేక రహదారులను దిగ్బంధించారు. అప్రమత్తమైన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. సౌండ్ గ్రెనేడ్‌లను, టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. తాజా అల్లర్లలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.కాగా, మానవత్వానికి వ్యతిరేకంగా క్రూర నేరాలకు పాల్పడ్డారనే కారణంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తున్నట్లు ఆ దేశ ప్రత్యేక ట్రిబ్యునల్ సోమవారం తీర్పు ప్రకటించింది.

## కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవు

పార్టీ బీజేపీ అని అభివర్ణించారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. సికింద్రాబాద్ గాయత్రి గార్డెన్స్ లో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు బాలాజీ నర్సతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో ఆరు నెలల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల కార్యాచరణ ప్రారంభించాయన్నారు.బీజేపీ ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్లనే జూబ్లీహిల్స్‌లో ఓడిపోయామన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులు, చీరలు పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిందన్నారు. బిహార్‌లో బీజేపీ గెలుపు చరిత్రాత్మకమన్నారు. నగరంలో పాలన వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని, డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య నిర్వహణ సరిగా చేపట్టలేదని ఆరోపించారు. ఖాళీగా ఉన్న రెండు పడక ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు. పేదల ఇళ్లను కూల్చొద్దని హైడ్రాను కోరారు.

## రైతుల బాధ వర్ణనాతీతం

ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.రైతుల పక్షాన ఆమె మాట్లాడుతూ పత్తి మొక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించడం లేదన్నారు. తుఫాను కారణంగా చేతికొచ్చిన పంట నష్టపోయి మనోవేదనకు గురవుతున్నారని చెప్పారు. మిగిలిన అరకొర పంటకైనా ఆదుకుంటారని ఆశిస్తే ఆ ఆశపై కూడా నీళ్లు చల్లిన పరిస్థితి నెలకొందన్నారు.క్వింటా పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110 ఉంటే మార్కెట్లో గరిష్టంగా రూ.7వేలు కూడా రైతులకు లభించడం లేదన్నారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి పత్తి పండిస్తే 6 క్వింటాలు కూడా దిగుబడి రాలేదని, మార్కెట్ ధరతో పోల్చితే ఇంకా రూ 10 వేలు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారనినారు. మొక్కజొన్నలకు కనీస మద్దతు ధర రూ. 2,400 ఉండగా మార్కెట్ లో ధర రూ. 1400 కూడా ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. తుఫాను ప్రభావంతో ఎకరాకు దిగుబడి 10 క్వింటాలకు తగ్గితే, రూ.35వేలు పెట్టిన పెట్టుబడికి వచ్చే రాబడి రూ.20వేల కన్నా ఎక్కువ లేకపోవడం ఆందోళనకరంగా ఉందని రైతులు చెబుతున్నారన్నారు.మిరపకు రూ.12 వేలు మద్దతు ధర ఉంటే రైతుకి దక్కింది రూ.6వేలేనని పేర్కొన్నారు.

## సొంత ఇల్లు నిర్మాణం కోసం ఇలా చేయండి

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రూ.2.50లక్షలను ప్రభుత్వం అందిస్తోందని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తెలిపారు.అర్హత కలిగిన ప్రతిఒక్కరూ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తద్వారా సొంతింటి నిర్మాణం చేసుకోవాలనుకునేవారు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం పొందాలన్నారు.సొంత స్థలం, ప్రభుత్వం నుంచి పొందిన పట్టా స్థలంలో ఇల్లు నిర్మించుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన వారు తమ వివరాలను గ్రామ, మున్సిపల్ వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పానికి తమ వంతుగా సహకరించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆర్థిక సాయం చేస్తాయన్నారు. నవంబర్ 30 లోపల వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సొంత స్థలం లేదా ప్రభుత్వం కేటాయించిన పట్టా స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది.

## 'చంద్రబాబు ఎప్పుడూ ప్రభుత్వ రంగానికి వ్యతిరేకమే'

ప్రభుత్వ రంగానికి వ్యతిరేకమనే విషయం మరోసారి రుజువైందన్నారు. ఆయన కేవలం ప్రైవేటు రంగానికి మాత్రమే అనుకూలమనేది ఆయన విశాఖ కార్మికులపై చేసిన వ్యాఖ్యలతో బయటపడిందన్నారు. 'స్టీల్ ప్లాంట్ కార్మికులపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. చంద్రబాబు తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకోవాలి. విశాఖ ఉక్కు అంటే భారతదేశానికి ఒక బ్రాండ్ విశాఖ స్టీల్ ప్లాంట్ ఎన్నో అవార్డులను సాధించింది. విశాఖ నగర అభివృద్ధిలో స్టీల్ ప్లాంట్ పాత్ర ఎంతో ఉంది. నిన్నటి వ్యాఖ్యలతో చంద్రబాబుకు పబ్లిక్ రంగం పై ఉన్న వ్యతిరేకత తేటతెల్లమైందివిశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వాలని అందరూ కోరుతున్నారు. సొంత గనులు ఇవ్వలేకపోతే సెయిల్ లో విలీనం చేయాలిటిడిపి ఎంపీలకు సిగ్గులేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వాలని అడగడం చేతకాదు. మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కుసొంత గనులు ఇవ్వాలని కేంద్రమంత్రిని టిడిపి ఎంపీలు అడుగుతున్నారు. విద్యా, వైద్యం , టూరిజాన్ని ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారు. అన్నీ ప్రైవేట్ పరం చేసి ఎవరిని పరిపాలన చేయాలనుకుంటున్నావ్ చంద్రబాబు. సంపద సృష్టి అంటే కార్పొరేట్లకు ఊడిగం చేయడమేనా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం చంద్రబాబు నైజం. చంద్రబాబు వ్యాఖ్యలు తెలుగుజాతిని అవమానించినట్లే. విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం అయితే చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోవడం ఖాయం. స్టీల్ ప్లాంట్ కోసం త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం' అని హెచ్చరించారు.

## పాతాళంలో ఉన్నా సరే పట్టుకొస్తాం: అమిత్ షా

ఫరీదాబాద్: ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వారు ఈ భూమ్మీద కాదు.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి కఠిన శిక్షలు పడేలా చేస్తామన్నారు. ఈరోజు(సోమవారం, నవంబర్ 17వ తేదీ) హరియాణాలోని ఫరిదాబాద్‌లో నార్తరన్ జోనల్ కౌన్సిల్(ఎన్‌జెడ్‌సీ) సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. దీనిలో భాగంగా అమిత్ షా మాట్లాడుతూ.. ఢిల్లీ పేలుళ్ల ఘటనపై తీవ్రంగా స్పందించారు. దేశంలో ఈ తరహా ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని హచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని దాని మూలాల నుండి నిర్మూలించడమనేది తమ సమిష్టి నిబద్ధత అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క 'బలమైన రాష్ట్రాలు మాత్రమే బలమైన దేశాన్ని సృష్టిస్తాయి అనే దార్శనికతను చాటడంలో జోనల్ కౌన్సిల్‌లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి రంగంలో జాతీయ పురోగతితో పాటు భారతదేశం యొక్క ప్రపంచ నాయకత్వంలో ప్రాంతీయ బలమే తమ లక్ష్యమన్నారు. ఇదిలా ఉంచితే, ఢిల్లీ పేలుళ్లలో మృతుల సంఖ్య 14కు చేరింది. ఈ రోజు ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

## ఓట్ల చోరీ మాని.. చేతనైతే అభివృద్ధి చేయండి

ఓట్ల దొంగతనం వల్లే బిహార్‌లో ఎన్డీయే గెలిచిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఎన్డీయే కంటే మహాగఠ్‌బంధన్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయని, అయినా ఎన్డీయేనే గెలవడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా అక్కడ ఎన్నికలు జరిగుంటే మహాగఠ్‌బంధన్‌కు 200 సీట్లు వచ్చుండేవన్నారు. కేంద్రం ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుబంధ సంఘంలా మారిందని మండిపడ్డారు. బీజేపీ నేతలు ఓట్ల దొంగతనం మానుకోవాలని, చేతనైతే దేశాన్ని అభివృద్ధి చేసి చూపాలని హితవు పలికారు. 'సర్' పేరిట బిహార్‌లో సెక్యులర్ ఓట్లను తొలగించారని ఆరోపించారు. భవిష్యత్తులో తెలంగాణలోనూ సర్ పేరిట సెక్యులర్ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందని, కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా సోమవారం గాంధీభవన్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం జరిగింది. ఇందులో మంత్రి పొన్నం ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యపరుస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేశారన్నారు. అధికారమే పరమావధిగా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడ్డారని విమర్శించారు. మంగళవారం నుంచి ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. ఒక వ్యక్తి కోసమో తాత్కాలిక లబ్ధి కోసమో ఇలా ఓట్ చోరీ చేస్తే దేశానికే నష్టం జరుగుతుందన్నారు.

# విద్యావ్యవస్థలో మార్పులకు ప్రభుత్వం సిద్ధం

**BRAOU** ను ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఒప్పందంతో బోధన, అభ్యాసం, పరిశోధనా రంగాల్లో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టేందుకు **iDEA** అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేయనుంది. టెక్నాలజీ ఆధారిత నాణ్యమైన విద్యను అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని **BRAOU** ప్రతినిధులు తెలిపారు.తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడమే కాక అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని **COL** అధ్యక్షుడు **& CEO** పీటర్ స్కాట్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, **BRAOU** వైస్ చాన్సలర్ ఘంటా చక్రపాణి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రజాపాలన వారోత్సవాలు, సౌదీ అరేబియా ప్రమాదంలో మరణించిన వారికి పరిహారం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడంతో, డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్?ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ రాష్ట్రం కూడా భాగం అవుతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో అర్బన్ డెవలప్?మెంట్ మినిస్టర్స్ రీజనల్ మీటింగ్ జరిగింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ , ఏపీ మంత్రి పి.నారాయణతో పాటు వివిధ రాష్ట్రాల మంత్రులు, ఉన్నాతాధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రణాళికలను కేంద్రానికి పంపించామని కేంద్రం వేగంగా అనుమతులు ఇచ్చి సహకరించాలని కోరారు. రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చెందితే దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు.వచ్చే నెల 9వ తేదీన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేయబోతున్నామని సీఎం చెప్పారు. ఈ డాక్యుమెంట్?లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలను ఆవిష్కరిస్తామన్నారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకనమి స్టేట్?గా అవతరించాలనే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. 2047 నాటికి కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో తెలంగాణ రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నామని చెప్పారు. మెట్రో రైల్ విస్తరణ, మూసీ రివర్ డెవలప్?మెంట్ ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్?కు కృష్ణా, గోదావరి జలాల తరలింపు, హైదరాబాద్ కాలుష్యం, ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు కేంద్రం సహకరించాలన్నారు. 30000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని ఈ సిటీ న్యూయార్క్, టోక్యో, జపాన్, సింగపూర్, దుబాయ్ వంటి నగరాలతో పోటీ పడేలా ఈ సిటీగా నిర్మించబోతున్నామన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మా పోటీ తమ పొరుగు రాష్ట్రాలతో కాదని ప్రపంచ నగరాలతో నేనన్నారు. మాకు ఇరుగు పొరుగున ఉన్నవన్నీ మా స్నేహపూర్వక రాష్ట్రాలు అన్నారు.రాష్ట్రంలో గిగ్ ప్లాట్ పామ్ వర్కర్ల ఉద్యోగ భద్రత, భీమా, కనీస వేతనాలకు సంబంధించిన విధాన రూపకల్పన చట్టానికి తెలంగాణ మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం సంక్షేమ, సామాజిక భద్రత కార్యక్రమాలు అమలు జరగనుంది.

# పెట్టుబడులు రాకుండా జగన్ కుట్రలు

దుయ్యబట్టింది. వోల్ట్ సన్ ల్యాబ్‌కు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించడాన్ని తప్పుపడుతూ జగన్ పత్రికలో రాసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుంటే, వాటిని అడ్డుకునేలా కుట్రల పార్టీ వైసీపీ కుట్రలు కొనసాగిస్తూనే ఉందని ప్రభుత్వం ఒక ప్రకటనలో విమర్శించింది. వోల్ట్ సన్ ల్యాబ్ ఏదో అల్లాటప్పా సంస్థ కాదని, ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరింది. కేవలం భూముల కోసమో? లేక ఇతర అవసరాల కోసమో స్థాపించిన సంస్థ అంతకంటే కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా రవి జైపురియా నేతృత్వంలో పనిచేస్తున్న ఆర్జే కార్ప్ గ్రూప్‌నకు మంచి పేరుందని, ఇందులో వోల్ట్ సన్ ల్యాబ్ కూడా భాగమని వివరించింది. రూ.90,000 కోట్ల టర్నోవర్ గల ఆర్జే కార్ప్ సంస్థ రాష్ట్రంలో 37 ఎకరాల కోసం వోల్ట్ సన్ ల్యాబ్‌ను స్థాపించిందంటూ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్జే కార్ప్ గ్రూప్‌లో భాగమైన వోల్ట్ సన్ ల్యాబ్ ఏదో అనామక కంపెనీ కాదని స్పష్టం చేసింది. తిరుపతి జిల్లాలోని నాయుడుపేట ఎంపీఎసఈసీలో రూ.1743 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ సోలార్ సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు సంబంధించి ఈ నెల 15వ తేదీన ఉత్తర్వు జారీ చేసినట్లు వివరించింది. ప్రభుత్వ పాలసీల్లో భాగంగా వేగవంతంగా ప్రాజెక్టు పూర్తిచేయడానికి రాయితీలను ప్రకటించినట్లు పేర్కొంది. వోల్ట్ సన్ సంస్థ 2 గిగావాట్ల సమగ్ర సౌర ఉత్పత్తి మాడ్యూల్‌ను తయారు చేస్తుందని వివరించింది. ఇంత మంచి పేరున్న సంస్థతో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందం చేసుకున్నామని తెలిపింది. వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా చెల్లుబాటు కావని తాజాగా విశాఖ సదస్సులో పెట్టుబడుల ఒప్పందాలు తేల్చి చెప్పాయని వెల్లడించింది. కియ, గూగుల్ లాంటి సంస్థలకు ఇచ్చే రాయితీలపైనా జగన్ ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ తీవ్ర ఆరోపణలు చేశారని గుర్తు చేసింది. తాజాగా వోల్ట్ సన్ ల్యాబ్ విషయంలోనూ ఇదే తరహాలో పెట్టుబడులకు అడ్డుపడేలా కుట్ర పన్నారని ధ్వజమెత్తింది.ఆర్జే కార్ప్ సంస్థకు ఫుడ్ ప్రాసెసింగ్, విద్య, ఆరోగ్యం, రియల్ ఎస్టేట్ తదితర రంగాలతో పాటు పెప్సికో బాట్లింగ్ భాగస్వామిగా, కేఎఫసీ, పిజ్జాహట్, కాస్టాకాఫీ వంటి ప్రధాన క్యూఎసఆర్ బ్రాండ్‌లను ఫ్రాంచైజీ రూపంలో నడిపే సంస్థగా పాపులారిటీ ఉందని ప్రభుత్వం వివరించింది. వరుణ్ బేవరేజెస్ లిమిటెడ్ (వీబీఎల్) అనేది ఆర్జే గ్రూప్‌నకు ప్రధాన సంస్థ అని పేర్కొంది. దేవయాని ఇంటర్నేషనల్ లిమిటెడ్ కూడా ఈ గ్రూప్ సంస్థేనని స్పష్టం చేసింది. జాతీయంగా, అంతర్జాతీయంగా మంచి పేరున్న ఈ గ్రూప్ పునరుత్పాదక విద్యుత్ రంగంలోకి అడుగుపెట్టిందని వెల్లడించింది. గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహం కోసం పలు దేశాలు వివిధ పాలసీలను అమలు చేస్తున్నాయని.. అయితే రాష్ట్రానికి మేలు జరగకుండా, కంపెనీలు రాకుండా, భయపెట్టేలా జగన్ కుట్రలు పన్నుతున్నారని విమర్శించింది. నిర్మాణాలు చేపట్టేందుకు ఎలా ముందుకొస్తారో చూస్తామంటూ కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా సోమవారం నాడు ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజలో లోకేశ్ తో పాటు సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి, నారా బ్రహ్మణి, దేవాన్ష్ పాలుపంచుకున్నారు.కుటుంబ సభ్యులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఈ పూజలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇది ఒక మధురమైన జ్ఞాపకమని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తాము రుద్రాభిషేకం సహా పలు ప్రత్యేక పూజలు చేసినట్లు నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఆ పరమశివుని కరుణాకటాక్షాలు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కుటుంబ శ్రేయస్సుతో పాటు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వివరించారు.మాజీ మంత్రి కేటీఆర్‌కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు.బీఆర్ఎస్ హయాంలోనే రైతు రాజులా బ్రతికాడని, రైతన్నలకు ఎలాంటి కష్టం లేకుండా చూసుకున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించిన కేటీఆర్.. అనంతరం బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రైతులకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతీ ధాన్యం గింజను కొన్నామన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో రైతును పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు.

# వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారు.

వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అరెస్ట్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఆయన మండిపడ్డారు. వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. "ఆయనను తాడిపత్రికి తీసుకెళ్లారని తెలిసింది. కానీ అరెస్ట్‌కు గల కారణాలను పోలీసులు వెల్లడించకపోవడం దారుణం. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగింది" అని అంబటి విమర్శించారు.వెంకటరెడ్డి వ్యాఖ్యల్లో నిజం ఉందో లేదో ప్రభుత్వం పరిశీలించాలి కానీ, ఇలా అరెస్ట్ చేయడం భయంకరమైన ధోరణి అని అంబటి అన్నారు. టీటీడీ పరకామణి చోరీ కేసు విచారణకు వెళుతూ మరణించిన సీఐ సతీశ్ కుమార్ ఘటనపై మాట్లాడితే అరెస్ట్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్ ఆదేశిస్తేనే పోలీసులు అరెస్టులు చేస్తున్నారా? అని నిలదీశారు. కొందరు పోలీసు అధికారుల తీరు మారకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వెంకటరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారో, ఎప్పుడు కోర్టులో హాజరుపరుస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. సోమవారం ఢిల్లీలో ఆరో రామ్‌నాథ్ గోయంకా స్మారకోపన్యాస కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. " రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న వామపక్ష పార్టీనా, మితవాద పార్టీనా అనేది ముఖ్యంకాదు. అభివృద్ధి విధానాలతో ఏ పార్టీ అయితే ముందుకెళ్తుందో ఆ పార్టీలకు మాత్రమే భవిష్యత్తు ఉంటుందని బిహార్‌లో తాజా శాసనసభ ఎన్నికల ఫలితాలు రుజువుచేశాయి. ప్రాంతీయ పార్టీల సారథ్యంలో కేంద్రంలో లేదా రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వాల దృష్టి మొత్తం అభివృద్ధి మీదనే ఉండాలి. భారతదేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు పెద్దగానే ఉంటాయని బిహార్ ఎన్నికలు నిరూపించాయి. అధికారం చేపట్టి సదుద్దేశంతో సత్కార్యాలు చేసే రాజకీయ పక్షాల వెంటే ప్రజలు నడుస్తారు. మళ్లీ వాళ్లకే ఓటేస్తారు. అద్భుతమైన మెజారిటీతో గెలిపించుకుంటారు. విదేశాల నుంచి తమ రాష్ట్రానికే భారీ పెట్టుబడులు వచ్చేలా బడా కంపెనీలను ఆకర్షిస్తూ, రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే రాష్ట్ర ప్రభుత్వా లను ఎప్పుడూ నా పూర్తి మద్దతు ఉంటుంది" అని అన్నారు. "బీజేపీ ఎప్పుడూ ఎన్నికల మీదే దృష్టిపెడుతుందని కొందరు అ భాండాలు వేస్తున్నారు. నిజానికి మేం ఎలక్షన్ మోడ్‌లో ఉండబోం. ఎన్నికల ప్రచారంవేళ ప్రజలతో మమేకమయ్యే ఎమోషనల్ మోడ్‌లో ఉంటాం. రోజూ 24 గంటలూ అభివృద్ధి, ప్రజల భావోద్వేగాల గురించే పట్టించుకుంటాం. అందుకే ప్రతిసారి మాకు విజయం దక్కుతోంది" అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించారు. " నక్సలిజం, మావోయిస్ట్ టెర్రరిజంకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ దేశంలో ఉనికిని కోల్పోతోంది. కేవలం విపక్షపార్టీగా మాత్రమే మిగిలిపోతోంది. గత ఐదు దశాబ్దాల్లో దేశంలో ప్రతి రాష్ట్రం మావోయిస్టుల దురాగతాలను చవిచూసింది. దేశ రాజ్యాంగాన్ని నమ్మని అలాంటి వాళ్లను కాంగ్రెస్ ప్రోత్సహిస్తోంది" అని మోదీ ఆరోపించారు. సౌదీ అరేబియాలో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. "మదీనా వద్ద జరిగిన ప్రమాదంలో భారత పౌరులు చనిపోవడం అత్యంత దురదృష్టకరం. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ సహాయక చర్యలు అందిస్తున్నాయి.

# భాగస్వామ్య సదస్సుతో ఏపీకి రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. విశాఖలోని తన క్యాంపు కార్యాలయంలో నిన్న ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లలో కియా వంటి ఒక్క పెద్ద కంపెనీని కూడా రాష్ట్రానికి తీసుకురాలేకపోయిందని విమర్శించారు.ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సుతో ప్రపంచ దేశాలు ఏపీ వైపు చూస్తున్నాయని గంటా అన్నారు. ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరయ్యారని, దీని ద్వారా ఇంధనం, ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ సహా 13 కీలక రంగాల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్‌తో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం సూటు, బూటు వేసిన ఫేక్ ప్రతినిధులతో పెట్టుబడుల సదస్సు నిర్వహించి, రాష్ట్ర పరువు తీసిందని గంటా ఆరోపించారు. ఆ ఉత్తుత్తి ఒప్పందాల బండారాన్ని సోషల్ మీడియా బయటపెట్టిందని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు చంద్రబాబు, మంత్రి లోకేశ్ విశ్వసనీయత ఉన్న కంపెనీలకే సదస్సులో అవకాశం కల్పించారని పేర్కొన్నారు.వైసీపీ హయాంలో ప్రారంభించి, పూర్తిచేసిన ఒక్క ప్రాజెక్టు చూపించినా తన పదవికి రాజీనామా చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ చేశారు. విశాఖలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కియా వంటి ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయింది. రెండు రోజులు జరిగిన పెట్టుబడిదారుల సదస్సుతో ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో పెడుతున్నామని సీఈవో సుందర్ పిచ్చై మూడు నెలల ముందు ప్రకటిస్తే.. వైసీపీ హయాంలోనే తీసుకువచ్చామని ఆ పార్టీ నేతలు ప్రకటించడం హాస్యాస్పదం' అని పేర్కొన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంటుపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు.రేవంత్ రెడ్డి అరవై సార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు.కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు.

# ఖమ్మం జిల్లాలో జరగాల్సిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు

మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. జిల్లాలో అనేక మంది మంత్రులు ప్రాతినిధ్యం వహించిన ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ఆమె పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందిస్తున్న, సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వలేకపోయారని ఆమె ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు రోజు రోజుకు అంచనాలు పెరుగుతుంది తప్ప 10 సంవత్సరాల్లో పూర్తి చేయకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మహబూబాబాద్ డోర్నకల్ కూడా సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే వాళ్లు లేరని, ప్రతిపక్ష పార్టీలు కూడా మౌనం వహిస్తుందని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కారం కోసం తెలంగాణ జాగృతి ద్వారా అనేక పోరాటాలు చేశామని ఆమె తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రజల సమస్యల కోసం ఎర్రజెండా పార్టీలతో జాగృతి కూడా భాగస్వామ్యం అవుతుందని ఆమె తెలిపారు. మధిర నియోజకవర్గం పర్యటనలో అనేక సమస్యలను ప్రజలు నా దృష్టికి తీసుకొని వచ్చారని ఆమె పేర్కొన్నారు. మధిర టౌన్ అనేక సమస్యలు ఉన్నాయని, దానికి తోడు 100 పడకల ఆసుపత్రి ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుతం హాస్టల్ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు కూడా పక్క హాస్టల్ భవనాలు నిర్మాణం చేయలేదని ఆమె ఆరోపించారు.ఖమ్మం జిల్లాలో తుఫాన్ ప్రభావంతో రైతులు అనేక నష్టాల్లో ఉన్నారని, దానికి తోడు పత్తి రైతులకు సీసీఐ కేంద్రాల్లో కొర్రీలు పెడుతున్నారని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి రైతులపై దృష్టి సారించి పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రజలకు రక్షణ కల్పించాలని బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. రిటర్నింగ్ వాల్ నిర్మించి ప్రజలను కాపాడాలని మంత్రులకు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వదులుకోవటం వల్లనే బీఆర్ఎస్ పార్టీకి భారీగా నష్టం పెరిగిందని ఆమె మనసులో చెప్పకనే చెప్పారు. కెసిఆర్ స్ఫూర్తితోనే తాను జాగృతి జన బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మధిర నియోజకవర్గంలో రాజకీయ హత్యలు జరుగుతున్నాయని, ఈ హత్యలపై పోలీసులు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. సామినేని రామారావు హత్యను పోలీసులు విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జాగృతి బాధ్యులు సుందర్, గట్టు కరుణ, నాయకులు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పాతర్లపాడులో సిపిఎం నేత సామినేని రామారావు కుటుంబాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరామర్శించింది. ఇటీవల సామినేని రామారావు కుటుంబంలో జరిగిన విషాదం నేపథ్యంలో కవిత అక్కడికి వెళ్లి బాధితులను ఓదార్చింది. అనంతరం కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ హత్య రాజకీయాలకు పాల్పడుతోందని, జరిగిన హత్యపై నిష్పక్షపాత విచారణ జరిపి.. హంతకులను వెంటనే అరెస్టు చేయాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులకు బెదిరించడం, భయపెట్టడం అలవాటని కవిత విమర్శించారు. రాష్ట్రస్థాయిలో రామారావు హత్యపై పోరాడేందుకు అండగా ఉంటానని కవిత హామీ ఇచ్చారు.

## గిరిజన విద్యార్థులు ఆరోగ్యం పట్ల అధికారులు నిర్లక్ష్యం వద్దు

పాడేరు బిజెపి ఇన్చార్జ్ రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు

**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని బిజెపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు సూచించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఫుట్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థినిలను ఆయన పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య విషయమై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న విషయం కలచివేస్తోందన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏజెన్సీలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ వంటి సంఘటన పునరావడం కాకుండా చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు .అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థినులు ఎందువల్ల అనారోగ్యం పాలయ్యారనే విషయమై పాఠశాల హెచ్ఎం గోపాల్ వార్డెన్ జ్యోతి తో పాటు ఏటీడబ్ల్యువో క్రాంతి కుమారును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో కిచెన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులు తాగేందుకు ఎక్కడి నుంచి వాటర్ వస్తుందో ఆ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

## విద్యార్థుల పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాలల హక్కుల పరిరక్షణ కో కన్వీనర్ రీమల గంగాధర్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అధికారులు నిరంతరం ఆశ్రమాల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాలల హక్కుల పరిరక్షణ జిల్లా కో- కన్వీనర్ రీమల గంగాధర్ అన్నారు. మన్యంలో ఆశ్రమ పాఠశాలను అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ మెరుగైన ఆహారం పిల్లలకు అందే విధంగాను నాణ్యమైన విద్య అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో జిల్లాలో డుంబ్రి గూడ, జెర్రీల, కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యానికి గురవడం తీవ్రంగా కలసివేసిందన్నారు. ఇలాంటి పరిస్థితులు మరి ఇతర పాఠశాలలో జరక్కుండా జిల్లా మండల స్థాయి అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

## తుఫాను కు పడిన గండి పూడ్చటం మరిచారు

**కర్లపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలంలో ఇటీవల వచ్చిన తుఫానుకు ప్రధాన రహదారులకు పలుచోట్ల గళ్ళు పడ్డాయి. రోడ్లమీద పడ్డ చెట్లను తొలగించారు కానీ రహదారులకు పడిన గండ్లు పూడ్చటం మరిచారు. దీంతో రహదారి విరిగిపడి పోతుంది. తుఫానుకు రహదారులు కోతకు గురై మండలంలో అనేకచోట్ల రోడ్లకు భారీ గండ్లు పడ్డాయి. వాటిని జెసిబి సహాయంతో పూడ్చి మట్టి వేస్తే సరిపోతుంది. కానీ అధికారులు వాటిని మరిచిపోవటంతో ఇప్పుడు రాకపోకలు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడే పరిస్థితి నెలకొంది ముఖ్యంగా కర్లపాలెం పేరలి రహదారిలో రెండు చోట్ల పెదగొల్లపాలెం పంచాయతీలో మార్పు చెన్నై పాలెం వద్ద భారీ గండి పెద మార్పు వారి పాలెం మత్రికట్టవ శివారులో ఒకటి పేరలి తుమ్మలపల్లి రహదారులు రెండు చోట్ల ఇలా మండలం మొత్తం దాదాపుగా ప్రధాన రహదారులకు చాలా గళ్ళు పడ్డాయి వీటిని అధికారులు వెంటనే పూడ్చకపోతే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది

## జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు జిల్లా పరిషత్ స్కూల్ గణపవరం విద్యార్థులు




**త్రిపురాంతకం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** 69వ ఎస్ .జి .ఎఫ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల(నవంబర్) 17 తేదీన సోమవారం మార్కాపురం డివిజనల్ స్థాయి ఖో ఖో పోటీలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు ) జరిగినాయి. ఈ పోటీలు 14 మరియు 17 సంవత్సరాల బాల బాలికల విభాగం నందు నాలుగు కేటగిరి లలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో త్రిపురాంతకం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం బాల బాలికలు సత్తా చాటి జిల్లా స్థాయి పోటీకు ఎంపికయ్యారు...

14సంవత్సరాల బాలికలు

వి రజిని ఎన్ వైష్ణవి పి కుమారి

బి సునీత టీ శాంతి పి స్వాతి

14 సంవత్సరాల బాలురు

డి మల్లికార్జున డి గోపీచంద్ ఏ మల్లికార్జున వి కార్తీక్ బి కార్తీక్ సిహెచ్ అజయ్

17 సంవత్సరాల బాలికలులి

ఎల్ వెంకట రజిత ఎస్ కృష్ణ సరిత పి పావని వి శివ వైష్ణవి ఎల్ నాగమణి వి శివమణి కే వైష్ణవి లక్ష్మి పి లక్ష్మీ సురేఖ

17 సంవత్సరాల బాలురు

పి కృష్ణ వంశీ కే సుధీర్ బాబు వి శ్రీకాంత్ సిహెచ్ మహేష్ పి సుమన్ వి కృపా రత్నం.

లు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు.

తమ పాఠశాల విద్యార్థులు ఖో ఖో గేమ్ లో జిల్లా స్థాయికి పోటీలకు ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జె ఆనందరావు గారు మరియు పాఠశాల సిబ్బంది ఎస్ ఏం సి చైర్మన్ విద్యార్థుల తల్లి తండ్రులు మరియు గ్రామస్తులు పాఠశాల ఫీజికల్ డైరెక్ట్ డి బాలరాజు ను మరియు విద్యార్థుల ను అభినందించడం జరిగింది

## విద్యార్థులే దేశానికి వెన్నుముక..

నేటిబాలలే రేపటి పౌరులు...

మత్తు పానియాలకు దూరంగా ఉండాలి ..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ."విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు.యువత దేశాభివృద్ధికి పునాది , ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుంబం,సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగ రాణి, ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి, డి డబ్ల్యు ఓ ప్రమీల, సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజన విద్యార్థులు ఆరోగ్యం పట్ల అధికారులు నిర్లక్ష్యం వద్దు

పాడేరు బిజెపి ఇన్చార్జ్ రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు







**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని బిజెపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు సూచించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఫుట్ పాయిజన్ కారణంగా అస్వస్థతకు గురై రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థినిలను ఆయన పరామర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య విషయమై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న విషయం కలచివేస్తోందన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఏజెన్సీలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ వంటి సంఘటన పునరావడం కాకుండా చర్యలు తీసుకోవాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు .అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థినులు ఎందువల్ల అనారోగ్యం పాలయ్యారనే విషయమై పాఠశాల హెచ్ఎం గోపాల్ వార్డెన్ జ్యోతి తో పాటు ఏటీడబ్ల్యువో క్రాంతి కుమారును వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో కిచెన్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులు తాగేందుకు ఎక్కడి నుంచి వాటర్ %u%వస్తుందో ఆ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమిల రాజు, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రీముల చంద్రరావు, చక్రధరరావు, రాజేంద్రపాలెం సర్పంచ్ పేటా సింహాచలం, కొయ్యూరు బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ధన్యం రాజు పద్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఐటీడీఏ పీవో









విధులు పట్ల నిర్లక్షం వహించిన వారిపై చర్యలు

పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ

**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటన లో విధులు పట్లనిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలో రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలను పిఓ సందర్శించారు. ముందుగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరగడానికి గల కారణాలను ప్రధానోపాధ్యాయులు గోపాల్ వార్డెన్ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. కేకు తినడం వల్ల ఇలా జరిగిందని వారు చెప్పడంతో కాకమ్మ కబుర్లు చెప్పవద్దని మండిపడ్డారు మంచినీటి సరఫరా అయ్యే ప్రాంతాలను, వంటసాలను, మరుగుదొడ్లను, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కాలం చెల్లె ఎందుకు సిద్ధంగా ఉన్న ఉప్పు ప్యాకెట్లు పరిశీలించారు. కాలం చెల్లిన నూనె ప్యాకెట్లు ఎందుకు స్టోర్ రూమ్ లో ఎందుకు ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో క్లాస్ రూమ్ లో ఏకాంతంగా మాట్లాడారు. అలాగే స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి కుళ్ళిన ఉల్లిపాయలు ఉండడంతో వార్డెన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీరు కూడా ఇలాంటి కుళ్ళిన ఆహార పదార్థాలు తింటారా అని ప్రశ్నించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో దుర్గంధం యద జల్లుతున్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ప్రసాదును ఆదేశించారు. అలాగే రాజేంద్రపాలెం పిహెచ్సిలో ఫుడ్ పాయిజన్ జరిగి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగిన రోజు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో ఉండ లేదని మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ పీవో దృష్టికి తీసుకు వెళ్లడంతో హాస్టల్ విద్యార్థులు కు సీరియస్ గా ఉంటే బాధ్యతాయుతమైన డాక్టర్ వృత్తిలో ఉండి నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. అనంతరం స్థానిక విలేకరులతో పిఓ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలలో జరిగిన సంఘటనపై విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం తప్పదని అన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ క్రాంతి కుమార్, పాల్గొన్నారు.

**అమరావతిలో సిఎస్ సమీక్షతో అధికారులు ఉరుకులు పరుగులు**

రాష్ట్ర రాజధాని అమరావతిలో సిఎస్ విజయానంద్ అల్లూరు జిల్లాలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలపై సోమవారం సమీక్ష నిర్వహించడంతో అధికారులు ఉరుకులు పరుగులు తీశారు. రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి నాలుగవ రోజు అవుతున్న ఉన్నత స్థాయి అధికారులు ఎవరూ కూడా ఈ పాఠశాలను సందర్శించలేదు. సిఎస్ సమీక్షతో హుటాహుటిన పాడేరు ఐటిడిఎఫ్ఓ తిరుమల శ్రీ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని పై ఆరా తీసారు.

# విద్యా నైపుణ్య పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన పుల్లలచెరువు కే.జీ.బీ.వీ. విద్యార్థులు







## విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి



**పుల్లల చెరువు నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోని కే.జీ.బీ.వీ. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఎస్ ఏ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 4వ తారీఖు నిర్వహించిన వృత్తి విద్య నైపుణ్య పోటీల్లో మండల స్థాయికి ఎంపికైన కస్తూర్బా గాంధీ బాలికలు ఆదివారం పొదిల్లో నిర్వహించిన ఎస్ ఎస్ ఏ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నైపుణ్య పోటీలు (స్కిల్ కాంపిటీషన్) లో హాజరయ్యారు. జిల్లాలో ఒకేషనల్ ఎడ్యుకేషన్,( వృత్తి విద్య) ఉన్న 71 పాఠశాలల విద్యార్థులు హాజరై తమ రూపొందించిన నమూనాలు ప్రదర్శించారు. న్యాయ నిర్ణయతలుగా వివిధ భాగాల వృత్తి నైపుణ్య పోటీల్లో పాల్గొన్న 71 పాఠశాల విద్యార్థులు ప్రతిభను ఆవిష్కరించిన మేరకు పుల్లల చెరువు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ డి బేబీ, కే సుందరమ్మ, జీ ఇందూ, ఎం ప్రీతి, విద్యార్థులు (స్కిల్ కాంపిటీషన్) పోటీల్లో ప్రదర్శించిన, వెబ్ సార్ వర్క్ గురించి ప్రదర్శించారు. ఈ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్టు న్యాయ నిర్ణయతలు అన్నారు. అలాగే జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తారఅని న్యాయ నిర్ణీతలు అన్నారు.దేవరపల్లి సంకీర్తన వృత్తి శిక్షణదారు ఐటీబిఐటిస్ ఉపాధ్యాయుురాలు మాట్లాడుతూ. విద్యార్థులు ఎంచుకోవడానికి అనేక రకాలైన వృత్తి అవకాశాలు అందుబాటులో

ఉన్నాయి, ఇవి వారి ఆసక్తులు, నైపుణ్యాలు మరియు విద్యా నేపథ్యంపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా, సైన్స్, కామర్స్ మరియు ఆర్ట్స్ వంటి వివిధ విభాగాల విద్యార్థులకు ప్రత్యేకమైన కెరీర్ మార్గాలు ఉన్నాయి. అని అన్నారు. ఈ సందర్భంగా కే.జీ.బీ.వీ. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ విద్యార్థుల వృత్తి అంటే విద్యార్థులు చదువు తర్వాత లేదా చదువుకునే సమయంలోనే ఏదైనా ఒక ప్రత్యేక వృత్తిలో నైపుణ్యం సంపాదించడం. ఇది సాంప్రదాయ విద్యతో పాటు, ఒక నిర్దిష్ట ఉద్యోగం లేదా వృత్తికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది. విద్యార్థుల వృత్తి నైపుణ్యాలు వారి భవిష్యత్తుకు ఉపాధి అవకాశాలను పెంచుతాయి మరియు వారు స్వయం ఉపాధి పొందడానికి సహాయపడతాయి అలాగే పుల్లలచెరువు మండలం కేజీబీవీ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుంచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు . ఇలాగే విద్యార్థులు నైపుణ్య విద్యలో మరెన్నో విజయాలు సాధించాలని . జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదగాలని విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పేరు తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరుకుంటున్నాను. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను చదువు ఒక్కటే కాకుండా విద్య నైపుణ్యం లో కూడా వారిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలోపుల్లల చెరువు కేజీబీవీ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ,దేవరపల్లి సంకీర్తన వృత్తి శిక్షణదారు ఐటీబిఐటిస్ ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.



## తాండూరులో 33 కెవి ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామానికి చెందిన 33 కె.వి. ఉపకేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం సందర్శించి, గ్రామానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కొత్త టౌన్ ఫీడర్ ను ప్రారంభించారు. సుమారు రూ. 5 లక్షల విలువైన ఈ ఫీడర్ ఏర్పాటు ద్వారా తాండూర్ గ్రామ ప్రజలకు ఇకపై నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. దీంతో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామస్తులు తరచుగా ఎదుర్కొంటున్న కరెంటు కోతల సమస్యను మదన్ మోహన్ ఎమ్మెల్యే కి తెలియజేయగా, వెంటనే స్పందించిన ఎల్లారెడ్డి ప్రత్యేక టౌన్ ఫీడర్ను ఏర్పాటు చేయించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా, ఇటీవల ఆత్మకూర్ గ్రామానికి చెందిన బాబా విద్యుత్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించిన విషయంపై, వారి భార్య శబేరా బేగం , కుటుంబానికి ప్రభుత్వం తరుపు నుండి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే తక్షణ స్పందన గ్రామస్థులు ప్రశంసించారు.

అఖండ భూమి

బుధవారం 19-11-2025

# శబ్దీపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలించిన జిల్లా కలెక్టర్...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రం లోని శాబ్దీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చింతల సుమలత శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. కలెక్టర్ ఇంటి నిర్మాణ పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకుంటూ పనులు ఎలా కొనసాగుతున్నాయి, బ్యాంక్ నుండి ఎంత రుణం పొందారు, ఇప్పటి వరకు ఎంత వ్యయం చేశారు,ఇసుక సరఫరా పరిస్థితి, నిర్మాణానికి అవసరమైన ఇతర సౌకర్యాల లభ్యత వంటి విషయాలను తెలుసుకున్నారు. త్వరితగతిన పని పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబం తమ స్వగృహంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధి దారు సుమలత మాట్లాడుతూ 2 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందనీ, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్లాబ్ వేయడం జరిగిందనీ, పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగాసంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించారా, ప్రస్తుతం ఉన్న నిర్మాణ టార్గెట్ ఎంత, మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య ఎంత,క్యాన్సల్ చేసిన ఇళ్ల వివరాలు, కారణాలు,మార్క్ వుట్ చేసిన ఇళ్ల సంఖ్య, మార్క్ వుట్ అయిన వాటిలో ఇంకా నిర్మాణం ప్రారంభం కానివి ఎన్ని అనే అంశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అర్హత గల కుటుంబం ప్రయోజనం పొందేలా పారదర్శకంగా, వేగవంతంగా పనులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, ఎంపిడిఓ,ఎంపీఓ, పంచాయితి సెక్రటరి, తదితరులు ఉన్నారు.

# అగ్ర మావోయిస్టు హిడ్మా ఖతం ఏపీ అటవీలో భారీ ఎన్‌కౌంటర్

## భార్య కుటుంబ సభ్యులు సహా ఆరుగురు మావోయిస్టులు మృతి

**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి మండల పరిధిలోని ఏళ్లుగా అనేక రాష్ట్రాలను సవాల్ చేస్తున్న మావోయిస్టు అగ్రనేత హిడ్మా చివరకు భద్రతా బలగాల దాడిలో మట్టుబడ్డాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు అతని భార్య, కుటుంబ సభ్యులు సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. రాష్ట్ర పోలీసులు ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించారు.

**తెల్లవారుజామున ప్రారంభమైన ముట్టడి**

విశ్వసనీయ సమాచారంతో దాడికి దిగిన గ్రేహౌండ్స్ బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. అడవిలో లోతుగా స్థావరాన్ని మార్చుకుంటూ తిరుగుతున్న హిడ్మా దళాన్ని పోలీసులు గుర్తించిన వెంటనే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. సుమారు ఒకన్నరకు గంటలపాటు జరిగిన తీవ్ర ఎదురు కాల్పుల్లో హిడ్మాతో పాటు అతడి భార్య, ఇద్దరు బంధువులు, మరో ఇద్దరు నమ్మకస్తులు చనిపోయినట్టు పోలీసులు గుర్తించారు.

**అనేక రాష్ట్రాల పోలీసులకు వేట తప్పించిన హిడ్మా**

హిడ్మా గత దశాబ్ద కాలంగా దేశంలో అత్యంత వేటాడబడిన మావోయిస్టుల్లో ఒకడు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా, ఆంధ్రప్రదేశ్



రాష్ట్రాల్లో భద్రతా బలగాలపై జరిగిన అనేక దాడులకు ఇతడే మాస్టర్‌మైండ్‌గా పోలీసులు భావించారు.

భద్రతా సిబ్బందిపై పేలుళ్లుఅడవిలో దాడులు

1)వ్యూహాత్మక దాడులకు నాయకత్వం

2)ఎర్రదళాల గూఢ సమావేశాల నిర్వహణ

3)హిడ్మా పాత్ర అత్యంత కీలకమని అధికారుల అభిప్రాయం.

భార్య బంధువుల మరణం మావోయిస్టులలో కలకలం ఈ ఆపరేషన్‌లో అతని భార్యతో పాటు కుటుంబానికి చెందిన వ్యక్తులు కూడా మృత్యుపడ్డారనే విషయం మావోయిస్టుల్లో తీవ్ర ఆందోళన రేపింది. హిడ్మా కుటుంబం అటవీ ప్రాంతంలోనే అతనితో పాటు తిరుగుతూ ముఖ్య సమాచారాన్ని పంచుకునే దళంగా పని చేసేది. వారి మరణంతో ఎర్రదళాల అంతర్గత నిర్మాణానికి కూడా పెద్ద దెబ్బతగిలినట్టు నిపుణులు పేర్కొంటున్నారు.



**ప్రదేశంలో భారీ శోధన కొనసాగింపు**

ఎన్‌కౌంటర్ అనంతరం పెద్దఎత్తున శోధన చర్యలు కొనసాగుతున్నాయి. మావోయిస్టుల తాత్కాలిక శిబిరం, పేలుడు పదార్థాలు, కమ్యూనికేషన్ పరికరాలు, పత్రాల కోసం పోలీసులు నిత్యం గాలిస్తున్నారు. మరికొంతమంది అటవిలోకి పారిపోయిన సూచనలు లభించడంతో గాలింపు మరింత వేగం పెంచారు.

**భద్రతా వర్గాల స్పందన**

భారీ ఆపరేషన్ విజయంపై ఒక ఉన్నత అధికారి మాట్లాడుతూ: “హిడ్మా హతమవడం మాత్రమే కాదు, అతని కుటుంబ సభ్యులు సహా కీలక దళం మట్టుబడటం మావోయిస్టు బలగాలకు సీరియస్ బ్లో. ఈ ప్రాంతంలో ఎర్రదళాల ప్రభావం మరింత బలహీనమవుతుంది,” అని అన్నారు.

# ప్రతి నెల 150 కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తున్న జిల్లా పోలీసులు




ఈ సంవత్సరం రూ. 2 కోట్ల 75 లక్షల విలువైన 1722 ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత..

స్పెషల్ డ్రైవ్ ద్వారా 143 (మొత్తం విలువ సుమారు ?23 లక్షలు) పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ.

మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి.

ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలి.

బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి



పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.

జిల్లా ఎస్పీ శ్రీ యం.రాజేష్ చంద్ర, ఐపిఎస్ ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చు అని జిల్లా పోలీస్ అధికారి యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైనదని, అందులో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్లు, సోషల్ మీడియా అకౌంట్లు, వ్యక్తిగత ఫోటోలు వంటి కీలకమైన డేటా ఉంటుందని ఎస్పీ తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు కేవలం పరికరాన్ని మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారాన్ని, ఆర్థిక భద్రతను కూడా కోల్పోతున్నారు అని ఆయన అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వాలని, అలాగే సిమ్ కార్డ్ ను బ్లాక్ చేసి అదే నంబరుతో కొత్త సిమ్ తీసుకోవాలని సూచించారు. అనంతరం సి ఈ ఐ ఆర్ వెబ్‌సైట్‌లో ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయడం ద్వారా ఫోన్‌ను సులభంగా గుర్తించి తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్పీ వివరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్.బి.ఐ బాలరాజు 6 మంది కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయబడింది అని అన్నారు. ఈ సంవత్సరం తొమ్మిధవ దఫాగా గత 15 రోజుల్లో ఈ బృందం 143 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది అన్నారు.ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మొత్తం 1,722 మొబైల్ ఫోన్లు, సుమారు ?2.75 కోట్ల విలువగలవి, బాధితులకు అందజేశాం అని ఎస్పీ అన్నారు. పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 4,169 మొబైల్ ఫోన్లు (?6.67 కోట్ల విలువగలవి) రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 143 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల వివరాలు బాధితులకు తెలపడం జరుగుతుందన్నారు. వారు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి సంబంధిత వివరాలు చూపించి తమ మొబైల్ ఫోన్లను స్వీకరించవచ్చు అని తెలిపారు.

# ఈ నెల 27న జరిగే బీడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్..

బీడీ ఆకు పైన తంబాకు పైన కేంద్ర బిజెపి ప్రభుత్వం వేసిన 28% జిఎస్టిని తొలగించాలి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్యుల సమావేశంలో చంద్రశేఖర్. మంగళవారం పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు ప్యాకర్స్ కు చాటన్ బట్టి వాలా టేకేదారులకు అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. బీడీ యూనియన్ మహాసభలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో గతంలో ఇప్పటికీ బీడీ యూనియన్ అభివృద్ధి చెందిందని కార్మికుల సమస్యల మీద వారు ఎదుర్కొంటున్న కంపెనీల యొక్క వేధింపుల పైన అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రధానంగా దేశాయి బీడీ కంపెనీ , శివాజీ టెలిఫోన్ ల%శీ%గర బీడి కార్మికుల సమస్యల మీద ప్యాకర్స్ టేకేదార్ సమస్యల పని సంఘం పని చేసిందని తెలపాటు. రాబోయే మూడు సంవత్సరాల కోసం ఈ మహాసభల్లో దిశా నిర్దేశం చేసుకోవాల్సి ఉంటుందని బీడీ కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు కంపెనీల దోపిడీ పైన పోరాటాలు ఇంకా ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఆకుపైన తంబాకు పైన 28 శాతం జీఎస్టీ




విధించిందో దాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా నాయకులు కర్రల సత్యం ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# దంపతులు ఇరువురికి ప్రశంశలు




**కామారెడ్డి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందినశేషారావువైద్య,అంగన్వాడీ టీచర్ ఉమారాణి వైద్య కు ప్రశంస పత్రాలు మంగళవారం అభినందించారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన శ్రీ కళా వేదిక బాల ల దినోత్సవాన్ని పురస్కరించు కుని అందమైన బాల్యం అనే శీర్షికన అంతర్జాలంలో నిర్వహించిన కవిత పోటీల్లో పాల్గొని ఉత్తమ కవితలు రాసినందుకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరిభూషణం, జాతీయ కార్య నిర్వహక కార్యదర్శి నూక సంపత్ కుమార్ కవి దంపతులను అభినందిస్తూ ప్రశంశ పత్రాలు అందించారు.

# పద్మ మృతదేహానికి గిడ్డి ఈశ్వరి నివాళులు.



**జి.మాడుగుల, నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మండల మాజీ ఎంపీపీ కొర్ర పద్మ కు పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి సోమవారం నివాళి అర్పించారు. పద్మ మృతదేహానికి సందర్శించి ఆమె కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. మంగళవారం టీడీపీ నాయకులు మృతదేహానికి సందర్శించి నివాళ్ళు అర్పించారు. టీడీపీ నాయకులు వరహాలరాజు, సోమెలి చిట్టిబాబు, వంతల కొండలరావు, కిమడు కళ్యాణం, చిరంజీవి, జి. రెడ్డిబాబు, పాటి భీంబాబు, కిడారి భీంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలుగుబంటి సాయి ఆధ్వర్యంలో ఘనంగా 18 మెట్ల పడిపూజ,ముఖ్య అతిథిగా డాక్టర్ చల్లా.





**ఆలమూరు, నవంబర్ 18(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు గ్రామంలో ఎలుగుబంటి సాయి ఆధ్వర్యంలో ఎలుగుబంటి శ్రీనివాస్ కుమారుడు కార్తికేయ జ్ఞానశివ సాయి మనువడు ,కుటుంబ సభ్యులతో కలిసి 18 మెట్ల పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సుమారు 800 మంది స్వాములకు ప్రత్యేకంగా టిఫిన్ ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సేవా వ్రతులు ,జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామికవేత్త, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక అనుభవాలు పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ, ఆయప్ప దీక్ష ద్వారా ఆధ్యాత్మిక శాంతి అభివృద్ధి చెందుతుంది అని, మనసు శుద్ధి, శ్రద్ధ పెరగడంతో మనోబలాలకు గట్టి మద్దతుగా నిలుస్తుందని డాక్టర్ చల్లా చెప్పారు. దీక్ష ఆత్మాభిమానాన్ని, ధ్యానాన్ని, ఆధ్యాత్మిక దిశానిర్దేశాన్ని అందించి జీవన మార్గంగా మారుతుందని తెలిపారు. ఇది భక్తులను దైవసంబంధంతో అనుసంధానం చేస్తుంది అన్నారు.దీక్షతో జీవితంలో సానుకూల మార్పులు కలుగుతాయని యువతలో విశ్వాసాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు . అయ్యప్ప స్వామి శక్తి ద్వారా పూజలో ఆధ్యాత్మిక ఉత్సాహం, శక్తి పెరిగి మనస్సులో మంచి మార్పులు తలెత్తనున్నాయని స్పష్టం చేశారు. అనంతరం ఎలుగుబంటి సాయి కుటుంబ సభ్యులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ను ఘనంగా సత్కరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆలమూరు సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, వెంకన్న బాబు,నార్గని సెంథిల్ కుమార్,వాసంశెట్టి సాయి, భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్తాయి పోటీలకు వీరభద్రాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లా స్తాయి పోటీలకు వీరభద్రాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయిన సందర్భంగా పాఠశాల హెచ్.యమ్ సి. హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్దులు చదువుతో పాటూ క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని పాఠశాలకు పేరుప్రతిష్ట?లు తీసుకురావాలన్నారని వ్యాయమ ఉపాద్యాయురాలు పి.సుభాషిని ఒక ప్రకటనలో తెలుపుతూ ఎంపికయిన విద్యార్థుల వివరాలు9వ తరగతి చదువుతున్న లక్ష్మీ పవిత్ర,7వ తరగతి చదువుతున్న అవంతిక ఖో ఖో యు14 విభాగంలో కబడ్డీ యు17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న చిన్నారి ఒంగోలులో జరగే రాష్ట్ర స్తాయి పోటీల సెలక్షన్స్ లో పాల్గొంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాల బోదనా సిబ్బంది క్రిష్ణమూర్తి ,బాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు







**యర్రగొండపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అభినందిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు. స్థానిక యర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయిన సంధర్భంగా హెచ్.యమ్ యమ్.డి కాశీం మండల విద్యాశాఖ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారని ముఖ్యంగా ఎంఈఓ ఆంజనేయులు ,మల్లూ నాయక్ క్రీడాకారులు పాఠశాలకు పేరుప్రతిష్ఠలు తీసుకురావడం తల్లిదండ్రులకు, పాఠశాలకు,గ్రామానికీ గర్వకారణమని విద్యార్థుల క్రమశిక్షణతో పాటు మంచి క్రీడాభుద్దులు నేర్పించడంలో వ్యాయమ ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నందుకు అభినందించారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు టి.త్రినాధ్,మాథ్యూ ఒక ప్రకటనలో తెలుపుతూ %ఖ%17 బాలుర విభాగంలో 10వ తరగతి చదువుతున్న అజయ్, అనీల్ అలాగే యు14 బాలుర విభాగంలో 9వ తరగతి చదువుతున్న నోమన్ ఖాన్,యు14 బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న మల్లిక,శ్రావణి,దేవీబాయి,మరియు సుస్మిత ఎంపికయినట్లు వీరంతా త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ పోటీల సెలక్షన్స్ లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాదరయ్య, బ్రహ్మయ్య,శివశంకరనాయక్,తేజునాయక్, ఖాశీంవలి,వెంకటరాములు, రజని శివయ్య,అన్సారి,జెస్సీ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# పిరికిటివారిపల్లి జడ్పి హైస్కూల్‌ను సందర్శించినమండల విద్యాశాఖ అధికారి ఇందిరాప్రసాద్..





**పుల్లల చెరువు నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని పిరికిటివారిపల్లి జెడ్పీ హై స్కూల్‌ను మండల విద్యాశాఖ అధికారిని ఇందిరాప్రసాద్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల విద్యా స్థాయి, బోధనా ప్రమాణాలు, మౌలిక వసతుల వినియోగంపై ఆమే సమగ్రంగా పరిశీలించారు. సందర్శనలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేశారు. భోజనశాల పరిశుభ్రత, అన్నం%-%కూరల నాణ్యత, వంటశాల నిర్వహణను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. తరువాత పది తరగతి విద్యార్థులతో సమావేశమై వారి చదువుల పురోగతి, పబ్లిక్ పరీక్షల సిద్ధతపై ఆరా తీశారు. ముఖ్యమైన ప్రశ్నలను అడిగి వారి అవగాహనను అంచనా వేసి, రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు క్రమబద్ధమైన అభ్యాసం అత్యవసరం అని సూచించారు. ప్రతిరోజూ మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ఉత్సాహపరిచారు. స్కూల్‌లో తక్షణం అవసరమైన సదుపాయాల విషయమై ప్రధానోపాధ్యాయులు వివరించగా, వాటిని పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, నిర్వహణ కమిటీ సభ్యులు , పాల్గొన్నారు.

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం...

46 వ సారి రక్తదానం చేసిన సామల సంతోష్ రెడ్డి..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెబిసి రక్తనిధి కేంద్రంలో సదాశివనగర్ మండలం మండలం ధర్మారావుపేట్ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి వారి కుమారుడు సామల కియాన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 46 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత సామల సంతోష్ రెడ్డి గతంలో ఎన్నో సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికోసం సకాలంలో రక్తాన్ని అందజేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడానికి యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహం అధ్యక్షుడు జమీల్ హైమద్,నిర్వాహకులు జీవన్,వెంకటేష్ లు పాల్గొన్నారు.

# వాదంపల్లి అమ్మని గుడిపాడు రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు




**యర్రగొండపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలో వాదంపల్లి అమ్మని గుడిపాడు రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా నీరజ మాట్లాడుతూ, గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రేపు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండవ విడత నగదు మొత్తం ఏడు వేల రూపాయలు అర్హులైన రైతులకు ఖాతాలలో జమ చేస్తున్నట్లుగా తెలిపారు.ఎర్రగొండపాలెం మండలం లో మొత్తం 8519 రైతులకు 5.71 కోట్ల రూపాయలు జమ చేస్తున్నట్లుగా తెలిపారు.కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది.రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు




**ప్రత్తిపాడు నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసంలో వచ్చే మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీటలాడాయి. ప్రత్తిపాడు మండలం ఎరకం పాలెం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో బ్రహ్మచారి లక్ష్మానంద స్వామి, వేద పండితులు కొక్కిరిగడ్డ సత్తిబాబు ఆధ్వర్యంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. లక్ష్మానంద స్వామీజీ మాట్లాడుతూ మాస శివరాత్రి సందర్భంగా ప్రతి నెల స్వామివారికి రుద్రాభిషేకం జరుగుతుందని తెలిపారు. కార్తీక మాసంలో మాసశివరాత్రి శివునికి ఇష్టమైన రోజు అని తెలిపారు. తెల్లవారుజాము నుండే భక్తులు ఈశ్వరునికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నేడు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

త్రిపురాంతకం మండల పరిధిలో ఉన్న రైతులకు శుభవార్త.

**త్రిపురాంతకం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నేడు అనగా 19.011.2025 తారీకు నాడు మన గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రేపు అందరు రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల చెయ్యనున్నారు. మన త్రిపురాంతకం మండల పరిధిలో 8872 రైతులకు రేపు 7000 చొప్పున నిధులు విడుదల కానున్నాయి.ఈ కార్యక్రమం రేపు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం త్రిపురాంతకం మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలల్లో లైవ్ కార్యక్రమం జరుగును. కావున ప్రతి రైతుసేవా కేంద్రలో పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు అందరూ కూడా కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చెయ్యాలి అని మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి తెలపటం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి %ఌ% షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అందజేశారు. మొత్తం 65 మంది లబ్ధిదారులకు ఈ కార్యక్రమంలో బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. ఆర్డిఓ అధికారి, ఎంఆర్ఓ, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. లబ్ధిదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ చెప్పారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

# చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ఎన్నో కుటుంబాలు ప్రాణాలు పణంగా పెట్టాయి....

చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి...



**హైదరాబాద్ నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** దేశంలో చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం లక్షలాది చేనేత కార్మిక కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన జాతీయ చేనేత బోర్డు, హ్యాండీక్రాఫ్ బోర్డు, మహాత్మా గాంధీ బునకర్ భీమా యోజన, ఐసిఐసిఐ లాంబార్డ్ ఆరోగ్య బీమా, హౌస్ కం వర్క్ షెడ్ పథకాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని తెలంగాణ చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి మూషం నరహరి ఆరోపించారు. మంగళవారం నాడు హైదరాబాదులోని హయత్ నగర్ లో జరిగిన చేనేత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమకు వినియోగించే ముడి సరుకులైన రంగులు, రసాయనాలతో పాటు చేనేత చీరలపై జిఎస్టి విధించి, చేనేత పరిశ్రమను చావు దెబ్బతీసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ ముడి సరుకులైన నూలు, రంగులు, రసాయనాలపై, చేనేత వస్త్రాలపై జీఎస్టీని పూర్తిగా రద్దుచేసి, చేనేత కలను ప్రోత్సహించి, చేనేత వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ మేరకు చేనేత కార్మికుల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జియో తాగుతున్న చేనేత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని సూచించారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 20న హైదరాబాదులోని నాంపల్లి లో గల చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమానికి చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.....

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో బంగారు పతకం సాధించింది అలేఖ్య



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల విబి అగ్రహారం గ్రామానికి చెందిన బొబ్బర లేక్య కి సత్యసాయి సేవ సంస్థల బ్యూటీ ఆఫ్ గాడ్ అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు అందులో రాష్ట్రస్థాయి లో విజేతగా నిలిచిన లేఖ్యాకి బంగారు పతకం పొందారు లేఖని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు శు భాకాంక్షలు తెలియజేశారు

# బెల్లంపల్లి విశ్వనాధపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**త్రిపురాంతకం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లె మరియు విశ్వనాథపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. .అలాగే వెల్లంపల్లె గ్రామంలో వరి పంటలను పరిశీలించటం జరిగింది. వరి పంట లో పంటలో దోమ గమనించారు, దోమ నివారణకు ముందస్తు చర్యగా పైమెట్రోజైన్ (50%) పిచికారీ చెయ్యగలరు అని సూచించారు , అదే విధంగా ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి త్రిపురాంతకం గ్రామంలో వరి పంట ను పరిశీలించటం జరిగింది. వరి పంటలో కాండం కుళ్ళు తెగ్గులు, అగ్గి తెగులను గమనించటం జరిగింది. కాండం కుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్సకోనజోలే 2.5 మి. లి లీటరు నీటికి కలిపి




పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.పంటలో అగ్గి తెగులు ఎక్కువ గా ఉన్నట్లయితే ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యూ.పి ను ఎకరానికి 125 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని సూచించటం జరిగింది. అదే విధముగా రబీ సాగు చేసే రైతులకు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు 30% సబ్సిడీ అని



తెలిపారు. ధర కిలో 98 రూపాయలు అని తెలపటం జరిగింది. కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్ర సిబ్బంది ని సంప్రదించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్ జాషువ ,గాలి యోగేశ్వరరావు, మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో గ్రామీణ కుటుంబ సర్వే .....



ప్రజా ప్రతినిధుల జీవితాలలో వెలుగులు,
చీకట్లో పేదల బ్రతుకులు....
సిపిఎం ఆరోపణ...

**ఆత్మకూర్ ఎం నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** గ్రామాలలో మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు తమ కుటుంబాలు, బంధుమిత్రుల జీవితాలలో వెలుగులు నింపుకుంటుంటే, ప్రజా ప్రతినిధులకు ఓటు వేసి గెలిపించిన ప్రజల జీవితాలు మాత్రం చీకట్లోకి వెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాలుగా ప్రజలు సమస్యలు ఎదుర్కొంటుంటే ప్రభుత్వాలు స్పందించకపోవడం సమంజసం కాదని అన్నారు. గ్రామాలలో స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. గ్రామంలో అంతర్గత మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిమ్మాపురం గ్రామం నుండి సర్వేపల్లి గ్రామం వరకు బీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలో నూతనంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎలాంటి షరతులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వైకుంఠధామం, స్మశాన వాటికకు వెంటనే సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలోని అన్ని వీధులలో విద్యుత్తు వీధి దీపాలు ఏర్పాటు చేసి, గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి సర్వే సందర్భంగా ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లేకుంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాసముల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కోసన బుచ్చయ్య, తలుపునూరి నరసయ్య, బొంత మల్లయ్య, వేముల నరసయ్య, తోటకూరి రామ నరసయ్య, బొంత లక్ష్మయ్య, మేడోజో శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు....

# డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తో చర్చలు కచ్చితంగా ఉంటాయి,
సిఐఐ సదస్సు గ్రాండ్ సక్సెస్ అయింది.
ఎన్నికల్లో ఈవీఎం టాంపరింగ్ చేస్తే 245 సీట్లు ఎందుకు వస్తాయి..
స్టీల్ ప్లాంట్ అంశం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుగా మాట్లాడారు అని వైయస్ఆర్ సిపి,
కమ్యూనిస్టు పార్టీలు వాక్యాలు చేశాయి
బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రెస్ మీట్ పాయింట్స్ :




**రాజమహేంద్రవరం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రాహుల్ గాంధీ ఓటు చోరీ అనే వినాదం బీహార్ రాష్ట్రంలో ఫ్లాప్ అయింది. రాజకీయ పక్షం పోలింగ్ బూత్ లో ఉన్న తరువాత సంవత్సరానికి 2 సార్లు ఎన్రోల్మెంట్ చేస్తారు. ఏజెంట్ల లిస్ట్ బూత్ లెవెల్ ఆఫీసర్ ద్వారా ఎమ్మార్వో కి పంపిస్తారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి అని తెలుపుతారు. రాహుల్ గాంధీ కి బూత్ లెవెల్ ఏజెంట్ లు లేరా , కాంగ్రెస్ ది ఆల్ ఇండియా పార్టీ కాదా. 50 సంవత్సరాలు పాలించలేదా..? కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ఇలా మాట్లాడితేనే 6 సీట్లు వచ్చాయి. బీహార్ అభివృద్ధిలో గుజరాత్ కు దీటుగా ఉంది. బీహార్ లో 2 ధఫలుగా ఎన్నికలు జరిగితే ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు ..అవగాహన లేని రాజకీయ వ్యవస్థ , తీరు తెన్నులు తెలియని పార్టీ. చంద్ర బాబు వాక్యాలు పూర్తిగా సమర్థిస్తున్నాను. 11,430 వేల కోట్లు మనం ఇచ్చాము, విద్యుత్ బిల్లు సైతం మాఫీ చేసాము. చైనా, రష్యా లో ఏమి జరుగుతుంది తెలిస్తే కమ్యూనిస్టులు మాట్లాడరు. స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ చెయ్యలేదు. టాటా పరిశ్రమకి వైజాగ్ స్టీల్ కి ఇస్తే 5 వేలుతో నడిపిస్తారు, ఇప్పుడు 35 వేలమంది ఉద్యోగులు ఉన్నారు. షుగర్ ఫ్యాక్టరీ, స్పిన్నింగ్ మిల్లు, డైరీ లు మూత పడ్డాయి. ఎందుకంటే నష్టాలు వచ్చాయి కాబట్టి. స్టీల్ ప్లాంట్ కు నష్టాల్లో ఉంటే సెయిల్ తీసుకోదు. వైయస్ఆర్ సీపీ మాట్లాడేది బుట్ట దాఖలు మాటలు. కమ్యూనిస్టులు వి భారతదేశాన్ని నష్టపరిచేవి. స్టీల్ ప్లాంటులో ప్రస్తుతం 86 శాతం ఉత్పత్తి జరుగుతుంది రాబోయే రోజుల్లో 100 శాతం ఉత్పత్తి దిశగా చేరుకుంటుంది. రాజమండ్రి కి 100 కోట్లతో ఏవియేషన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు జరగబోతుంది. సోలార్ పవర్ ను విదేశాలకు అమ్ముతున్నారు. 5000 మెగావాట్ సోలార్ హైబ్రిడ్ ఎనర్జీ ఏపీ లో తయారు అవుతుంది. విజయనగరంలో, ద్వారక తిరుమల, కర్నూలు పరిశ్రమలు రాబోతుంది. పెట్రోల్ ప్రత్యామ్నాయంగా సీఎన్జీ కు సబ్సిడీ అందిస్తోంది.

# రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల జమను అధికారులు విజయవంతం చేయాలి




జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రైతుల ఖాతాల్లోకి ఈ ఏడాది అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అధికారులు విజయవంతంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో అర్హులైన 1,14,991 మంది రైతులకు మొత్తం ?7,699.90 లక్షల నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అన్నదాత సుఖీభవ%-%2వ విడత క్రింద రూ. 5,749.55 లక్షలు, పీఎం కిసాన్ 21వ విడత క్రింద ?1,950.34 లక్షలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నేపథ్యంలో, కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో, అలాగే %=ాఖ% కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం పాటించాలని తెలియజేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తదితరులు గోపాలపురం నియోజక వర్గం దేవరపల్లి మండలం గౌరిపట్నం ఆర్ ఎస్ కే పరిధిలో జరిగే కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుందనీ జేసి వై మేఘా స్వరూప్ తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని, గ్రీవెన్సులను క్లోజ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎండోర్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద నూతన గృహాలు మంజూరు చేయడానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపీడీవోలు సర్వే చేసి గుర్తించాలని సూచించారు. సర్వే, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి స్వామిత్వ సర్వేలో పురోగతి సాధించాల్సిందిగా, ప్రతి వారం సమీక్ష చేపడతామని తెలిపారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను సందర్శించి మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, భోజనం నాణ్యత, వార్డెన్ల అందుబాటు, మొత్తం సంక్షేమాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రోడ్లు%-%భవనాల అధికారులు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను సందర్శించి భవనాల ఫిట్నెస్పై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రతి నెల ఒక రోజు వసతి గృహాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.వో టి. సీతారామమూర్తి, ఎస్డీసీ ఎస్. భాస్కర్ రెడ్డి, డీపీఓ వి. శాంతమణి, డీడీఓ పి. వీణా దేవి, ఏడి సర్వే బి. లక్ష్మీనారాయణ, సీపీఓ ఎల్. అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

# కోకో పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన రామసముద్రం పాఠశాల విద్యార్థి పీడీ బాలు నాయక్ విద్యార్థి డి అశోక్ రెడ్డి



**పుల్లల చెరువు నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం రామసముద్రం లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థి ఎస్ జి ఎఫ్ 69వ గేమ్స్ ఆటల పోటీల్లో మార్కాపురంలో డివిజనల్ లెవెల్ లో డి అశోక్ రెడ్డి జిల్లా లెవల్ కు సెలక్ట్ అయినట్టు రామసముద్రం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా లెవెల్కు సెలెక్ట్ అయిన డి అశోక్ రెడ్డి స్టేట్ లెవెల్ కి వెళ్లి ఆడతారని పిడి. బాలునాయక్ తెలిపారు. డి.అశోక్ రెడ్డి పిడి బాలు నాయక్ చెప్పిన విధంగా క్రమశిక్షణతో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జిల్లా స్థాయికి ఎంపికైనట్టు డి అశోక్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకోవడానికి అనేక రకాలైన వృత్తి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి, ఇవి వారి ఆసక్తులు, నైపుణ్యాలు మరియు విద్యా నేపథ్యంపై ఆధారపడి ఉంటాయి. సాధారణంగా, సైన్స్, కామర్స్ మరియు ఆర్ట్స్ వంటి వివిధ విభాగాల విద్యార్థులకు ప్రత్యేకమైన కెరీర్ మార్గాలు ఉన్నాయి. అని ఆయన అన్నారు.అలాగే పిడి .బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల వృత్తి అంటే విద్యార్థులు చదువు



తర్వాత లేదా చదువుకునే సమయంలోనే ఏదైనా ఒక ప్రత్యేక వృత్తిలో నైపుణ్యం సంపాదించడం. ఇది సాంప్రదాయ విద్యతో పాటు, ఒక నిర్దిష్ట ఉద్యోగం లేదా వృత్తికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుంది. విద్యార్థుల వృత్తి నైపుణ్యాలు వారి భవిష్యత్తుకు ఉపాధి అవకాశాలను పెంచుతాయి మరియు వారు స్వయం ఉపాధి పొందడానికి సహాయపడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు, పిడి బాలు నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమ స్ఫూర్తి కారులకు

" ఆహ్వానం " కొంతకాలం కుల ఉద్యమాలను " ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ " కోసం ప్రక్కన పెడదామా ! మిత్రమా ...

ఆంధ్ర మహాసభ – జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తిని సేవ్ ఆంధ్రప్రదేశ్ , జై ఆంధ్రప్రదేశ్ నినాదంతో ప్రగతిని సాధిద్దాం .

స్వచ్ఛమైన ఆంధ్రులకు , ఉద్యమ కారులకు , సామజిక అభ్యుదయ వాదులకు "విజ్ఞాపన"

మేడా శ్రీనివాస్ , పిలుపు..

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ...



**రాజమహేంద్రవరం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కు కొంతమంది సినిమా వాళ్ళు శాపంగా మారరని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆవేదన చెందారు .. భారతదేశంలోనే అత్యంత గొప్ప రాష్ట్రం "ఆంధ్రప్రదేశ్" అని , ఇక్కడ వున్న విలువైన వనరులు ఏ రాష్ట్రం లోను లేవు . రాజకీయ పెత్తందారి కాలుష్యంతో ఆంధ్రప్రదేశ్ బిడ్డల భవిష్యత్ విల విల లాడుతుంది . నిత్యం ప్రజలు ఏ స్థాయిలో నష్ట పోతున్నారో కనీస జ్ఞానంతో ఆలోచించ కుండానే ప్రస్తుత పాలకులకు జె జే లు కొడుతున్నారు. ఎందుకు జిందాబాద్ లు కొడుతున్నామో ఏమి సాధిస్తున్నామో కనీసం ఆలోచించకుండానే మొత్తం ఒంటిని కాల్చుకుంటున్నాము . సొంత బిడ్డల భవిష్యత్ ను కళ్ల ముందే నాశనం చేసుకుంటున్నాము . ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్ వుందని గ్రహించాలి .అనాలోచితంగా కొన్ని కుల ఉద్యమాలు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నాయి . అనేక మంది కుల ఉద్యమాల నేతలు సొంత కులాల సంబంధాలను కనీసం కలుపుకోరని , అలాంటి వారు ఆంధ్రప్రదేశ్ కు కుల నాయకులుగా చెలామణి అవుతూ రాజకీయ శున్యాన్ని సృష్టిస్తున్నారు . ఈ తరహా రాజకీయ కాలుష్యానికి ప్రముఖంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి రెండు కుటుంబాలు బాధ్యులుగాను, శాపం గాను మారారు . ఒక రకమైన వినోదపు మత్తును యువత మెదడుల్లోకి కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థల ద్వారా వ్యూహాత్మకంగా చొప్పిస్తు విష కుట్రలు చేస్తున్నారు . కొన్ని కార్పొరేట్ మీడియా లకు యువత బానిసలుగా మారే విధంగా ఎక్కువ వీక్షకులు పెరిగే విధంగా కిరాయి మార్కటింగ్ లను ప్రోత్సహిస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖంగా రెండు మీడియా సంస్థల వార్తలు చూడటానికి చదవటానికి అలవాటుగా మారితే గంజాయి , హిరైన్, కోకైన్ వంటి ప్రమాదకర మత్తు ప్రధార్ధాలకు బానిసలుగా మారటం వంటిదేనన్నారు . ఈ మీడియా సంస్థల వార్తలకు బానిసలైన వారికి ఎక్కువగా సొంత మేధస్సు చచ్చుబడి పోయి కుత్రిమ మేధస్సు తోనే మాట్లాడుతుంటారు . నిజం మరిచిపోయి అవాస్తవాలను నిజాలుగా మాట్లాడుతూ సామజిక కాలుష్యానికి కారకులుగా తయారవుతున్నారు . కోల్పోతున్నది మరిచిపోతున్నాము . నష్ట పోతున్నది జేబులో ఆస్తిగా పెట్టుకుంటున్నాము . ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నేరుగా నాశనం చేస్తున్నది పాలకులు అయితే అందుకు కారకులు మాత్రం ఆ మీడియా సంస్థలు మాత్రమే నని ఆయన తీవ్రమైన ఆవేదన వ్యక్త పరిచారు . ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బిడ్డల భవిష్యత్ అత్యంత ప్రమాద కర స్థితిలో వుంది . ఘోరమైన అప్పులతో ఆంధ్రప్రదేశ్ మనుగడను ఉనికిగా ముందుకు నడిపించుకుంటున్నాము . ప్రస్తుత రాజకీయ అవినీతి పాలకుల తీరు ఆస్తులు కార్పొరేట్ పాలకులకు , అప్పులు , పేదరికం సామాన్యుల సొంతం అన్నట్టు సాగుతున్న నేటి పాలనను, ఆ మీడియా సంస్థలను ఆంధ్రులు సాగానంపాల్సిన భాద్యత ప్రతి ఆంధ్రుడు గురుతర భాద్యతగా స్వీకరించాలి . ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ నేడు అందాకారంగా వుంది . అప్పులు , ఆర్తనాదాలు ఆంధ్రులకు నిత్యం స్వాగతాలు పలుకుతున్నాయి . పౌష్టిక ఆహారం కార్పొరేట్ బిడ్డలకు , కలుషిత ఆహారం సామాన్యుకు అన్నట్టుగానే కాలకుట విష పాలన అమలు జరుగుతుంది . ఆంధ్రప్రదేశ్ లోగల విలువైన వనరులు గుజరాతి సంస్థలు , కొన్ని విదేశీ , స్వదేశీ కార్పొరేట్ సంస్థలు దోచుకుపోతున్నాయి . మిగిలిన వనరులను మొత్తం ఆంధ్ర పాలకులు దోచుకుంటు పంచుకుంటున్నారు . ఇక ఆంధ్రులకు మిగులుతున్నది ఏమిటో మన ఆంధ్రప్రదేశ్ మేధావులు ఆలోచింప చేయాలి . మన ఆంధ్రప్రదేశ్ యువత , మేధావులు ఆ మీడియా సంస్థలు, ఆ రెండు సినిమా కుటుంబాలను , ఆ రెండు రాజకీయ కుటుంబాలను స్వచ్ఛందంగా భహిష్కరిచి వారికోసం మాట్లాడుకోవటం అవమానంగాను, ఒక బూతుపదం అన్నట్టుగా బావించిన నాడే ఆంధ్రప్రదేశ్ లో సామాన్యులు సంపన్నులుగా నిలుస్తారు . మనం ఇన్నాళ్లు కోల్పోయిన గొప్ప భవిష్యత్ ఆంధ్రులకు దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు .. విభజన అనంతరం ఆంధ్రులను పచ్చిగా మోసం చేసింది మోదీ సర్కార్ అని నేరుగా కనపడుతున్న పచ్చి నిజం . మరొక నిజం మన ఆంధ్రులను మోసం చేస్తున్నది దోచుకుంటున్నది ఆ రెండు రాజకీయ కుటుంబాలు అని గ్రహించాలి . ఆంధ్రులు కోల్పోయిన భవిష్యత్ ను యుద్ధప్రాతిప్రదికన సాధించుకోవాలి అంటే ఒక్కటే మార్గం అని ప్రతి ఆంధ్రుడు గ్రహించే ఏకైక పరిష్కారలు జై ఆంధ్రప్రదేశ్ , సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదం తోనే నని ఆయన గుర్తుచేస్తున్నారు ...

ఆంధ్రప్రదేశ్ కు తక్షణ పరిష్కారాలు ..

(1) ప్రత్యేక హెూదా – రాయితీ లతో కూడిన విభజన హామీలు సాధన ..

(2) పోలవరం జాతీయ ప్రాజెక్ట్ సాధన ..

(3) రామాయపట్నం మేజర్ ప్రాజెక్ట్ సాధన ..

(4) పూర్తి స్థాయి ప్రభుత్వ సంస్థ గానే కడప ఉక్కు ఫ్యాక్టరి సాధన .

(5) విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి గనులు కేటాయించి పూర్తి స్థాయిలో ప్రభుత్వ పరంగా కొనసాగించటం .

(6) కాకినాడ పెట్రో కెమికల్ కంప్లెక్స్ ను సాధించటం . ఉపాధి మార్గాలకు బాసటగా నిలిచి నిరుద్యోగ సమస్యను ప్రారదోలటం ..

(7) 12 వ ఆర్ధిక సంఘం సిఫార్సు మేరకు కే జి బేసిన్ లాభల్లో 50% ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిధులు సాధన . రైతులకు నష్టం లేని విధంగా ఒక గొప్ప అద్భుతమైన రాజధాని నిర్మాణ సాధనతో ఈ తరం వారికి ఆదర్శంగా నిలవటం .

(8) అద్భుతమైన రోడ్ల నిర్మాణాన్ని సాధించి చూపిస్తాం తెల్ల రేషన్ కార్డు అవసరం లేని జీవితాలను సామాన్యుల సొంతం చేస్తాం .

(9) భారతదేశం నుండి సొంత రాష్ట్రాన్ని వదిలి వలసలకు , ఉపాధి మార్గాలకు తరలిపోయే అవసరాలు లేకుండా స్వదేశం , స్వరాష్ట్రం లోనే గొప్పగా ఉపాధి మార్గాలు పొందే అద్భుతమైన భవిష్యత్ భారతీయ ఆంధ్ర రాష్ట్ర యువత భవిష్యత్ కు సొంతం చేస్తాం .

(10) యువత పై అక్రమ కేసులకు తావులేని విధంగా వారి బంగారు భవిష్యత్ కు, భద్రతకు బాసటగాను , అండగాను నిలుస్తాం .

(11) ప్రైవేట్ కార్పొరేట్ విద్యా – వైద్య దోపిడికి అడ్డుకట్ట వేస్తాం . అనేక కుటుంబాలకు అండగా నిలుస్తాం . ప్రజల ఆరోగ్యలకు రక్షణగా పనిచేస్తాం ..

జై ఆంధ్రప్రదేశ్ – సేవ్ ఆంధ్రప్రదేశ్ నినాదంతో యావత్ ఆంధ్రులు ఈ మహెూన్నత ఉద్యమంలో భాగస్వాములు కావాలి . పేదరికం లేని సమన్న ఆంధ్రప్రదేశ్ ను మన ఆంధ్రులకు అంకితం చేద్దాం . ఆనాటి ఆంధ్ర మహాసభ – జై ఆంధ్ర ఉద్యమ స్ఫూర్తితో మరో స్వాతంత్ర పోరాట ఉద్యమం ద్వారా ముందుగా మన ఆంధ్రప్రదేశ్ ను సంస్కరించుకుందాం . "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" ఆధ్వర్యంలో ప్రతి ఆంధ్రుడు , మేధావులు, విద్యార్థులు, యువత, విశ్రాంత ఉద్యోగులు , సామాజిక స్పృహ గలవారు , జర్నలిస్టులు, న్యాయవాదులు, వైద్యులు , పట్ట బద్రులు ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవటానికి ప్రత్యేక్ష కార్యాచరణలో భాగస్వాములు కావాలని, అందుకు త్వరలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను సిద్ధం చేసుకుందామని అర్పిసి అధ్యక్షులు పిలుపునిచ్చారు .

# ఘనంగా రేగట్లమ్మ పండగ



గొలుగొండ పేటలో

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పెద్ద గొలుగొండపేట గ్రామంలో మంగళవారం రేగట్లమ్మ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు అమ్మవారికి వేకు జామనే అభిషేకములు పూజలు నిర్వహించి భక్తులు అమ్మవారి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు సాయంత్రం అమ్మవారికి సంబరం తో బయలుదేరి సాంస్కృతిక ఆధ్యాత్మిక జనరంజకమైన వేషధారణలతో ఊరేగింపుగా బయలుదేరి కోలాటములు భజనలు విద్యుత్ కాంతులతో అమ్మవారి జాతర కమిటీ సభ్యులు నిర్వహించారు అమ్మవారి కి భక్తులు మొక్కులు చెల్లించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1.62 కోట్లు మంజూరు : ప్రత్తిపాటి

ప్రత్యేక విజ్ఞప్తిపై స్పందించి నియోజకవర్గంలోని పలు పాఠశాలల అభివృద్ధికీ నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్



**చిలకలూరిపేట నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, ల్యాబ్ లు, ప్రహరీల నిర్మాణం, కంప్యూటర్ రూముల ఏర్పాటుకు ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసింది. మంత్రి లోకేశ్ గతంలో చేసిన విజ్ఞప్తిపై స్పందించి, కేంద్రప్రభుత్వ సహకారంతో చిలకలూరిపేట రూరల్, పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.2.10 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి కూడా అదనంగా నిధులు కేటాయించారు. చిలకలూరిపేట మండలంతో పాటు ఇతర మండలాల్లోని పాఠశాలలకు కూడా నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. తన అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రి లోకేశ్ నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలోని, మౌలిక వసతులు అవసరమైన కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు నేడు అదనంగా బిగ్స్ (బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) కార్యక్రమంలో భాగంగా మరో రూ.1.62 కోట్లు మంజూరు చేయిస్తున్నట్టు తెలియచేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అడిగిన వెంటనే పాఠశాలల అభివృద్ధికి కేంద్ర సహకారానికి, రాష్ట్ర కేటాయింపులు జతచేసి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుల తరుపున మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధ్యాయుల బోధనా విధాన పరిశీలనకై "టీచ్ టూల్ " పై శిక్షణా



**యర్రగొండపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని సుమారు 20 మంది ఉపాధ్యాయులకు టీచ్ టూల్ శిక్షణా తరగతులు జరుగుతున్నట్లు కోర్స డైరెక్టర్ యంఇఓ ఆంజనేయులు తెలిపారు. శిక్షణా తరగతులలోని ఉపాధ్యాయులకు గత సంవత్సరంలో సుమారు 9 రోజులు శిక్షణా తరగతులు నిర్వహించారనీ , మారుతున్న విద్యావిధానంలో మరలా శిక్షణా తగతులు ఏర్పాటు చేశారనీ , శిక్షణ తీసుకున్న వారు తర్వాత వారికి కేటాయించబడిన పాఠశాలలలోని ఉపాధ్యాయులను పరిశీలించి లీప్ యాప్ ద్వారా సమాచారం నమోదు చేయాలనీ , ఉపాధ్యాయులకు ఫీడ్ బాక్ యిచ్చి పాఠశాలలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు.క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు , స్కూల్ అసిస్టెంట్ లు , సిఆర్ యంటీ లు శిక్షణలో పాల్గొని వారి క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పరిశీలించాలనీ , శిక్షణా తరగతులుచక్కగా ఉపయోగించుకోవాలన్నారు.మరో యంఇఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ శిక్షణ లో నేర్చుకున్న అంశాలు పాఠశాల స్థాయిలో చక్కగా అమలు చేయాలనీ , 4 , 9 మరియు 14 నిమిషాల సమయాలలో స్నాప్ షాట్ తీయాలనీ రిపోర్ట్ లీప్ యాప్ ద్వారా అప్ లోడ్ చేయాలన్నారు. జి హెచ్ ఎస్ హెచ్ఎం ఖాసీం పాల్గొని గ్రౌండ్ లెవెల్ లో ఇంప్లిమెంట్ చేయాలని కోరారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు 6 క్లస్టర్ లలో హెచ్ఎంఎస్ కి కమిషనర్ జూమ్ మీటింగ్ జరిగింది ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి సిలబస్ ఈ నెల చివరికి అవ్వాలి, పరీక్షలకు అందరూ హాజరు కావాలని, ఎఫ్ ఎల్ ఎన్ క్లాసెస్ నిరంతరం జరగాలి, డిసెంబర్ 5న మెగా పిటిఎం జరుగుతుందని తెలియజేశారు. శిక్షణా కార్యక్రమంలో ఆర్ పి లుగా శాకమూరి శ్రీనివాస్ , యు.యేసోబు చక్కని ఉదాహరణలతో ,ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో కృత్యాధారితంగా , తరగతులు నిర్వహించారు. కార్యక్రమం కు టీ స్నాక్ లతో పాటు భోజన వసతి కల్పించటం జరిగింది.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలనునిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగాఆముదాల మురళి, శతావధాని, తిరుపతి వారిచే సౌందర్యలహరిపై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. రెండవ కార్యక్రమములో భాగంగా బి. ఎస్. చరణ్ మరియు వారి బృందం, కర్నూలు వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, గజవదన, ఓం నమశ్శివాయ, భో..శంభో, మహాదేవశంభో అఖిలాండేశ్వరి తదితర గీతాలకు ప్రణతి, సుమప్రియ,గీతాశ్రీ, స్వాతి, విజయ, పుష్ప, పద్మ, గీతాంజలి తదితరులు నృత్య ప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ను పోస్కో సంస్థకు అమ్మేయాలనుకున్నప్పుడు జగన్ కు కార్మికుల కష్టసుఖాలు గుర్తురాలేదా? : ప్రత్తిపాటి



కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడమే చంద్రబాబు తప్పా?

గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కు పరిరక్షకులు నోరేత్తలేదేం?

విశాఖ స్టీల్ ప్లాంట్ ను గంపగుత్తగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన జగన్ అండ్ కో విషప్రచారాన్ని ప్రజలు ఎప్పటికి నమ్మరు

**చిలకలూరిపేట నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయ అజ్ఞానులు, కాలానుగుణంగా మారుతున్న అభివృద్ధి సాధ్యాసాధ్యాల గురించి తెలియని మందబుద్ధులే విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారు. కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడం తప్పెలా అవుతుందో వారు సమాధానం చెప్పాలి. ఒక పబ్లిక్ సెక్టార్ సంస్థకు గతంలో దేశంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు చేయని సాయం చంద్రబాబు చేశారనే నిజాన్ని గ్రహించాలి.

**అప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టి.. ఇప్పుడు నీతివాక్యాలా?**

అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా స్టీల్ ప్లాంట్ ఆస్తులు, భూములు అమ్మకానికి పెట్టిన జగన్ %ఛ% కో నేడు నీతి వాక్యాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మొత్తం ఉక్కు ఫ్యాక్టరీనే గంపగుత్తగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన వారు నేడు పోసుకోలు కబుర్లతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారనే నిజం ప్రజలకు తెలియంది కాదు. గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి ఆ ప్రాంతంలో రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కుపరిరక్షకులు, కార్మిక పక్షపాతులు నోరేత్తలేదేమి? విశాఖ ఉక్కు పేరెత్తే అర్హత జగన్ కు వైసీపీకి లేదు.

**విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు.**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీనేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కృషిచేశారు. ప్లాంట్ ను కాజేయాలని చూసిన జగన్ దుర్మార్గాన్ని పటాపంచలు చేస్తూ కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రప్రభుత్వ రాయితీలతో కలిపి చంద్రబాబు రూ.14 వేల కోట్ల వరకు సాయం అందేలా చూశారు. అంతకుముందు వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్నప్పుడే స్టీల్ ప్లాంట్ నష్టాల భర్తీకి రూ.1350 కోట్లు అందించింది చంద్రబాబు కాదా? మరోసారి రూ.1400 కోట్ల ప్యాకేజీ మంజూరు చేయించి ప్లాంట్ మనుగడను కాపాడింది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చంద్రబాబే. ప్రభుత్వ సాయం, సహకార సద్వినియోగంతో సంస్థను వృద్ధి చేస్తేనే కార్మికులు, వారి కుటుంబాలకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే అందరూ అంగీకరించాల్సిన వాస్తవం. ప్రభుత్వాలు, నాయకులు ప్లాంట్ మనుగడకోసం ఉదారంగా అందించే సాయాన్ని, కొందరు తమస్వార్థ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం ఎంతవరకు సబబో విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఆలోచించాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో హితవుపలికారు.

# జర్నలిస్టుల భద్రత సంక్షేమమే జేడిఆర్ఎఫ్ ధ్యేయం

జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఎంపిక

జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50 శాతం రాయితీ కల్పించేందుకు పోరాడుతాం

జే.డీ.ఆర్.ఎఫ్ రాష్ట్ర నాయకులు మేడా శ్రీనివాస్







**రాజమహేంద్రవరం, నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల భద్రత, సంక్షేమం ధ్యేయంగా జెడిఆర్ఎఫ్ ( జర్నలిస్ట్ డెమొక్రసీ రైడ్స్ ఫోరం ) పనిచేస్తుందని జేడిఆర్ఎఫ్ రాష్ట్ర నాయకులు మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమండ్రి ఆర్యపురంలోని జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేడిఆర్ఎఫ్ కు జాతీయస్థాయిలో గుర్తింపు ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం భద్రతే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన చేశారు. జర్నలిస్టులపై అక్రమ కేసులకు తావు లేకుండా రక్షణ కల్పించడమే జేడిఆర్ఎఫ్ లక్ష్యమని పేర్కొన్నారు. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50% రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ప్రభుత్వ విచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబాలకు వైద్య బీమా వర్తించే విధంగా జెడిఆర్ఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కమిటీని ఎంపిక చేశారు.

జె డి ఆర్ ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు : జేడిఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా మారంపూడి సోమరాజు ( రాజమండ్రి ), ఉపాధ్యక్షులుగా గొర్రెల రాజు ( సీతానగరం ), సెక్రటరీగా కూడలి రత్నకిషోర్( రాజమండ్రి ) జాయింట్ సెక్రటరీగా సన మంద్ర లాజర్( సీతానగరం ) ,ట్రెజరర్ గా పిచ్చుక మహేష్, మీడియా కోఆర్డినేటర్ గా ఎం.వి.ఎస్. రమేష్, కమిటీ సభ్యులుగా సింగంశెట్టి రాఘవేంద్రరావు, అత్తులూరి కిషోర్, బొమ్మన బాల భాస్కర మురళీకృష్ణ, కోడి కిషోర్, చల్లా విజయ బాలానంద, కల్లేపల్లి నాగరాజు, నల్లజర్ల శ్రీనివాసరావు, నిట్ల సాయిరాం, గునుపూడి సోమశేఖర్, కత్తి శ్రీనివాస్ లను కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

# ఫుడ్ పాయిజన్ కు గురై పూర్తి స్థాయిలో వైద్యం పొందిన 25 మంది విద్యార్థులు డిశ్చార్జ్.



ఏటిడబ్యూఓ క్రాంతికుమార్ వెల్లడి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురైన దాదాపు 35 మంది విద్యార్థినిల్లో 25 మందినీ డిచార్చి చేసినట్టు ఏటిడబ్యూఓ క్రాంతి కుమార్ తెలిపారు.ర్ మేరకు వీరందరిని స్థానిక పి హెచ్ సి నుండీ మంగళవారం సాయింత్రం ఆశ్రమ వసతి గృహానికి తరలించినట్టు ఏటిడబ్యూ తెలిపారు. శనివారం రాత్రి రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలలో ఒక విద్యార్థినీ కి పుట్టిన రోజు సందర్భంగా పిల్లలు కేక్ తినిన నేపథ్యంలో ఫుడ్ పాయిజన్ అయి అదే రోజు దాదాపు 20 మంది వరకు విరోచనాలు, వాంటింగ్స్ చోటు చేసుకున్న పరిస్థితిలో ఆయా పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే.ఈ కారణంగా స్థానిక పి హెచ్ సి లో వైద్యం పొందిన వారంతా ప్రస్తుతం వారందరి ఆరోగ్య పరిస్థితి పూర్తి స్థాయిలో మెరుగుగానే ఉన్నందున దాదాపు 30 మందిలో 25 మందిని డిచార్జి చేసినట్టు ఏటిడబ్యూ ఓ క్రాంతి కుమార్ ఈ ప్రకటనలో తెలిపారు.

అఖండ భూమి
బుధవారం 19-11-2025

# సాగునీరు అందించడంలో పాలకులు విఫలం

నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం

46 వేల ఎకరాలకు సాగునీరు అందించే వరకు పోరాటం-

తాసిల్దార్ కార్యాలయం ముట్టడి-

**దేవనకొండ నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో నిత్యం కరువు కాటకాలతో విలవిలలాడుతున్న పశ్చిమ ప్రాంతా రైతుల పొలాలకు సాగునీరు అందించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమైనట్లు జిల్లా సిపిఎం కార్యదర్శి గౌస్ దేశాయ్, విమర్శించారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తెర్నేకల్ గ్రామం నుండి చేపట్టిన బైక్ యాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో మండలంలోని హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా 46 వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యం పంట కాలువల నిర్మాణాలు పూర్తి కాక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. మండలంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే వరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ పంట కాలువల నిర్మాణాలకు నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు పంపుతున్నారే ఆ నిధులను మంజూరు చేయించడంలో అధికార ప్రజాప్రతినిధులు బాధ్యతగా తీసుకోవడం లేదని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్ డి ఎస్ నిర్మాణాలు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అధికార ఎన్డీఏ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని, అతివృష్టితో అపార పంట నష్టం సంభవించినప్పటికీ రైతులను ఏమాత్రం ఆదుకోలేదన్నారు. హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీటి మళ్లింపు చేస్తామని చెప్పుకోవడం ప్రకటనలకి పరిమితమైందన్నారు.దేవనకొండ మండలం చుట్టూ సాగునీటి వనరులు ఉన్న ఇప్పటికీ సరైన సాగునీటి సదుపాయం




లేదన్నారు. మండలంలో కరివేముల, తెర్నేకల్లు, కప్పట్రాళ్ల గ్రామాల మధ్యన హంద్రీనీవా ప్రధాన కాలువ పెండింగ్ పనులు ఉండడం వలన మండలానికి సాగునీరు సక్రమంగా రావడం లేదని పేర్కొన్నారు. పంట కాలువలు లేకపోతే సాగునీరు రైతుల పొలాలకు అందడం కష్టంగా ఉందని, పంట కాలువలు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. వెంటనే పంట కాల్వల నిర్మాణం చేపట్టాలని హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. మండల రైతాంగం విస్తృత డిమాండ్ మేరకు గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి కోటకొండ , మాచాపురం వరకు కాలువ తీసుకురావాలని తద్వారా మండలానికి మరో 10 వేల ఎకరాలకు సాగునీరు మరియు చెరువులకు నీళ్లు మళ్లించేటువంటి అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. పాలకుల ,అధికారుల చిత్తశుద్ధి లోపంతో రైతాంగం శిక్ష అనుభవిస్తుందని సాగు నీటిని సాధించుకునేందుకు మండల రైతాంగం ఐక్యంగా పోరాడాలని వారు కోరారు. బుధవారం 19వ తేదీ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉంటుందని కావున మండల ప్రజానీకం పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనీ సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. అదేవిధంగా 20 తేదిన పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయాలని వారు కోరారు.

**రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టాడు: ఎమ్మెల్యే విరూపాక్షి**

సిపిఎం తలపెట్టిన బైకు యాత్రకు మండల వైసీపీ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాదిన్నర పాలనలో రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోగా, అప్పుల ఊబిలో నెట్టాడన్నారు. రైతులు పండించే పంటలైన ఉల్లి, పత్తి మిరపకు ఎలాంటి మద్దతు ధర లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు వైపు నష్టపోతూ మరోవైపు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో అనావృష్టితో తీవ్రంగా రైతులు నష్టపోయారన్నారు. రైతుల పక్షాన పోరాడే సిపిఎం పార్టీకి అన్ని విధాలుగా మద్దతు తెలిపి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర రెడ్డి, జిల్లా కోశాధికారి మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్, ఎంపీపీ భర్తలు ఉముంబా, ఎంపీటీసీ సభ్యులు నామాల శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ సభ్యులు చాప వీరన్న, రాఘవేంద్ర, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్,సూరి, పరమేశు, మహబూబ్ భాష ,బజారి, పాండురంగడు, వివిధ గ్రామాల సిపిఎం నాయకులు, సుధాకర్, నాగేంద్ర, లోకయ్య, సునీల్, రాయుడు ,రంగన్న లింగన్న పురుషోత్తం భాస్కర్ వెంకటేష్ పరాక్రమ రాముడు, సుభాన, దొడ్డప్ప ,రాయుడు, రవీంద్ర ,లింగన్న, నాగేంద్ర, లోకయ్య,లక్ష్మిరెడ్డి,బదేసబ్, కౌలుట్లయ్య రాజు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలోనందీశ్వరస్వామికి విశేషపూజ



**శ్రీశైలం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికిశనగల బసవన్న స్వామివారికి విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా సర్కారీసేవగాఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## ఎస్టి కాలనీలో ఉన్న సమస్యలు అధికారుల దృష్టికి



**చెరుకుపల్లి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఎస్టీ కాలనీలో ఉన్న సమస్యలు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమరగిరి వెంకటప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్టీ కాలనీలను, అంగన్వాడి కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా యానాదులు గిరిజన యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు చౌటూరి రమేష్, ఆయా కాలనీలా సంఘ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# జోరుగా కోటి సంతకాల సేకరణ

ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ రంగంలోనే నడపాలి ఎమ్మెల్యే విరూపాక్షి

వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి



**దేవనకొండ నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గం లోని దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెర్నేకల్ గ్రామంలో సర్పంచ్ అరుణ్ కుమార్ అధ్యక్షతన కోటి సంతకాల కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను తప్పు పట్టారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులు ఎంత నష్టపోతారో అనే విషయాన్ని ప్రజలకు తెలుపుతూ ప్రజలను చైతన్య పరుస్తూ కోటి సంతకాల కార్యక్రమం గడపగడపకు తిరుగుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు చేపట్టారు, ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కూటమి ప్రభుత్వంలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరం అవుతుందని ఫీజులు భరించలేనంతగా పెరుగుతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందుబాటులో లేకుండా పోతుందని, పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ సేవలు శాశ్వతంగా దూరమవుతాయని, ప్రజల ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా క్షీణిస్తుందని, లక్ష కోట్లు విలువచేసే ప్రజల ఆస్తులు ప్రైవేటు పరం అవుతాయని, ప్రజా నిధులతో నిర్మించిన సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం రాజ్యాంగ పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కు పై జరుగుతున్న దాడిగా భావిస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు తన బినామీలకు అప్పజెప్పడానికి కూటమి ప్రభుత్వం చూస్తుందని తెలిపారు, ఏది ఏమైనా ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం కానివ్వమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామక్రిష్ణ , మధుసూదన్ రెడ్డి, హంపి రెడ్డి ,నామాల శీను,వీరన్న,మాదన్న, పులి నరేష్ మండల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అత్యవసర సమావేశం

పాల్గొన్న టిటిడి బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు, టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీటీడీ పాలకవర్గం

పచేజీ కమిటీ మీటింగ్ లో పాల్గొన్న బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట తిరుమలనవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్ట్ బోర్డు సమావేశం జరిగింది. ఈ అత్యవసర సమావేశానికి టీటీడీ బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షత వహించగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, పాలక మండల సభ్యులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ముఖ్యమైన పరిపాలనా మరియు అభివృద్ధి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం తిరుమల అన్నమయ్య భవన్‌లో జరిగింది. ప్రధాన నిర్ణయాలు: వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం అన్నమయ్య భవన్ లో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన పచేజి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎక్కడ రాజీ లేకుండా స్వామివారి ప్రసాదం తయారీలో ఉపయోగించే నెయ్యితో సహా అన్ని వస్తువులు నాణ్యమైనవి కొనుగోలు చేయాలని వీటికి సంబంధించిన టెండర్ జాతీయ స్థాయి టెండర్ దారులను పిలవాలని అన్నారు.

## చిలకలూరిపేటలో వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ దరియావలిపై కేసు నమోదు




**చిలకలూరిపేట నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలిపై కేసు నమోదైంది. టీడీపీ 24వ వార్డు అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ వలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్సై చెన్నకేశవులు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన మరనాత మహిమోత్సవాలు.



**ఆలమూరు, నవంబర్ 18(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలంలోని కీర్తి శేషులు, రెవ. జె ప్రభుదాసు స్థాపించిన రూపాంతర దేవాలయం బైబిల్ మిషన్ చింతలూరు ఆధ్వర్యంలో మంగళవారం నుండి గురువారం వరకు ఘనంగా మరనాత మహిమోత్సవాలు జరగనున్నాయి. మొదటి రోజు సభ ఘనంగ ప్రారంభం అయింది అని ఈ మహోత్సవాలకు ఆహ్వానితులు, విశ్వాసులు భారీగా హాజరు కావడంతో విశేషోత్సాహ వాతావరణం ఏర్పడింది అని చింతలూరు కొత్తూరు సెంటర్ రోడ్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమం లో కన్వీనర్ రెవ. జె జె వి శామ్యూల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మహోత్సవాలు ఏసు ప్రభువు యొక్క మహత్తును విశదీకరించేందుకు అనేక అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో ప్రసంగించిన దైవ జనులు ఏసు ప్రభువు ప్రేమ, దయ, శ్రేష్టత, మరియు ఆయన మరణం ద్వారా క్షమాపణ దొరుకును అని అయిన గొప్పతనాన్ని వివరించారు. భక్తులను ఆధ్యాత్మికంగా బలపరచడం లక్ష్యంగా ఈ మూడు రోజుల క్రైస్తవ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఇక రేపటి, గురువారం సభల్లో కూడా స్థానిక క్వయిర్ చే సుమధుర సంగీతము, ఆకర్షణీయ ప్రసంగాలతో కొనసాగనున్నయి అని ఈ మహోత్సవాల ద్వారా విశ్వాసులు ఆధ్యాత్మిక శక్తిని పొందుతూ, జీవితాలు అభివృద్ధి చేసుకొనే అవకాశాన్ని పొందవచ్చు అని సామ్యూల్ తెలిపారు.

## అండర్ - 19 చెస్ టోర్నమెంట్ లో అత్యున్నతమైన ప్రతిభను చూపి మెమెంటో అందుకున్న యన్.సత్య వర్షిని



**యర్రగొండపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** బ్రిలియంట్ హైస్కూలు కు చెందిన 5 వ తరగతి విద్యార్థిని యన్.సత్య వర్షిని ని విజయవాడలో జరిగిన అండర్ - 19 చెస్ టోర్నమెంట్ లో అత్యున్నతమైన ప్రతిభను చూపి మెమెంటో,మరియు సర్టిఫికెట్ (ప్రశంస పత్రం) ను పొందిందని బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప( కె.పి) ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల విడుదల




**యర్రగొండపాలెం నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం 19-11-2025 న ఉదయం 11 గంటలకులి యర్రగొండపాలెం మండలం గురిజెపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండవ విడత విడుదల కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటారు. రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభ్యున్నతికి లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన 'అన్నదాత సుఖీభవ%-%పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు విడుదలకు మరొక అడుగు ముందుకేసింది. ఏటా రైతుకు రూ.20,000 ఆర్థిక సాయం అందించాలన్న పరిపాలనా సంకల్పాన్ని నిలబెట్టుకుంటూ మొదటి విడతగా రూ.7,000 ఎ 2025 ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రేపు రెండో విడత నిధులు ల46.86 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేస్తూ విడుదలకు సిద్ధం అయింది.ఈ కార్యక్రమానికి టీడీపీ కూటమి నాయకులు, క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, రైతులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మనవి.

## చింతల మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

వ్యవసాయ కార్మిక సంఘం నివాళులు....




**చౌటుప్పల్ నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** దేశంలో దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం తన ఉద్యోగాన్ని సైతం వదిలి, ప్రజా ఉద్యమాలకు అంకితమై, ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కార్యదర్శి కొండమడుగు నరసింహులు అన్నారు. భూపాల్ రెడ్డి మరణ వార్త విన్నవారు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. చింతల భూపాల్ రెడ్డి చౌటుప్పల్ ప్రాంతంలో రైతుల, వ్యవసాయ కూలీల, అసంఘటితరంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి, విజయం సాధించి ప్రజల పక్షాన జీవితాంతం నిలబడిన ప్రజానాయకుడు అని కొనియాడారు. చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గ్రామంలో ప్రజలందరి సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సాగునీరు కీలకమని భావించి పిల్లాయిపల్లి కాల్వ కోసం అనేక పోరాటాలు నడిపి, కాలువను సాధించి, రైతులకు సాగునీరు అందించి, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించిన ప్రజా నాయకులు అని చెప్పారు. నిరంతరం ఎర్రజెండా రాజ్యం కోసం, దోపిడి రహిత సమాజం కోసం, సమసమాజ నిర్మాణం కోసం పనిచేస్తూ, అనారోగ్యంతో మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు వామపక్షవాదులు, ప్రజాతంత్ర వాదులు నిరంతరం ప్రజా పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు....

# నేటి నుండి జిల్లాలో నాలుగు రోజులపాటు సిపిఐ బస్సు జాత....

భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు....

సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల వెల్లడి....

**భువనగిరి నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** నేటి నుండి యాదాద్రి భువనగిరి జిల్లాలో సిపిఐ బస్సు జాత నాలుగు రోజులపాటు పర్యటించనుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు నేటి నుండి జిల్లాలోని అన్ని మండలాల్లో సిపిఐ రాష్ట్రవ్యాప్త బస్సుయాత్ర ప్రచారం చేయడం ఉందని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని, స్వాతంత్రోద్యమ ఉద్యమంలో అగ్ర భాగాన నిలబడి, దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిందని గుర్తు చేశారు.




ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొని రాష్ట్రం సాధించేవరకు పోరాటం చేసిందని చెప్పారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని అన్నారు. 4000 కమ్యూనిస్టు యోధుల బలిదానంతో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచ చరిత్ర ఎర్రజెండా దేనిని గుర్తు చేశారు. ఈ దేశంలో కార్మికులు, విద్యార్థులు, రైతులు, మహిళల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేస్తున్న పార్టీగా ప్రజల హృదయాలలో సిపిఐ సుస్థిర స్థానం సంపాదించిందని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభ విజయవంతం కోసం నిర్వహిస్తున్న రాష్ట్ర బస్సు జాత బాసర నుండి ప్రారంభమై నేడు జిల్లాలోని నారాయణపురం, చౌటుప్పల్ మండలాలలో పర్యటిస్తుందని తెలిపారు. నవంబర్ 20న బీబీనగర్, భువనగిరి మండలాల్లో పర్యటించి, నవంబర్ 21న వలిగొండ, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్ ఎం, మోటకొండూర్, యాదగిరిగుట్ట మండలాలలో పర్యటిస్తుందని వివరించారు. నవంబర్ 22న రాజపేట, ఆలేరు మండలాల్లో బస్సు యాత్ర ప్రచారం చేయనుందని చెప్పారు. ఈ బస్సు జాతకు జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు, కళాకారులతో ఘన స్వాగతం పలికాలని పిలుపునిచ్చారు....

## బద్దం గంగారెడ్డి అక్రమ షెడ్డు కు నోటీసులు..

-అనుమతులు లేకుండా షెడ్డు వేశారని..

-రోడ్డును ఆక్రమించాడని..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి లోని గోవింద్ పేటకు వెళ్లే చౌరస్తా వద్ద బద్దం గంగారెడ్డి మొదటి అంతస్తులో మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మించినందున టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసు జారీ చేశారు. మామిడిపల్లి లోని గోవింద్ పెట్ కు వెళ్లే చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డుపై మొదటి అంతస్తులో టీఎస్ బిపాస్ అనుమతి లేకుండా అక్రమంగా మూడు షటర్లు వేసి భారీ షెడ్డును నిర్మించారు. ఈ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో ఆంజనేయులు ఆదేశాల మేరకు వారం రోజుల కిందట టి పి ఓ మల్లికార్జున్ షెడ్డు ను పరిశీలించారు. మున్సిపల్ అనుమతి లేకుండా షెడ్ నిర్మించినందున గంగారెడ్డికి నోటీసు జారీ చేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా మొదటి అంతస్తులు షెడ్డు నిర్మించినందున తొలగించాలని నోటీసులో పేర్కొన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు చేపడతామని చెప్పారు. అంతేకాకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో నున్న మడిగల ఎదుట సుమారు 15 ఫీట్లు ఆక్రమించి షెడ్ ను నిర్మించారు. మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి మడిగెల ఎదుట షెడ్ వేసినందున వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..

-గిరి ప్రదక్షణ చేస్తే పాపాలు తొలగిపోయి, మోక్షం లభిస్తుంది..

-ఎమ్మెల్యే పైడి..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నవనాథ సిద్దుల గుట్ట ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన నవనాధుని గిరి ప్రదర్శనలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మంగి రాములు మహారాజ్ తో కలిసి గిరి ప్రదర్శనలో పాల్గొని చెప్పులు లేకుండా సిద్దుల గుట్ట చుట్టూ గిరి ప్రదర్శన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరి ప్రదక్షణ ఎంతో పవిత్రమైందని సిద్దుల గుట్ట చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే పాపాలు తొలగిపోయి, మోక్షం లభించి కోరుకున్న కోరికలు నెరవేరుతాయని అన్నారు. అరుణాచలం, యాదగిరిగుట్ట, సింహాచలం అన్నవరం వంటి అనేక ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలలో ఈ ఆచారం ఉందని కొన్ని సంవత్సరాలుగా మన ఆర్మూర్లో గిరి ప్రదక్షణ జరుగుతుందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ ప్రదక్షణలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మంజుల బాలు. సర్వసమాజ్ అధ్యక్షుడు కొట్టాల మోహన్, ఆకుల శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కార్ల సెగ్మెంట్‌లో పోటాపోటీ.. ది బెస్ట్ కారు ఏదంటే?



భారతదేశంలో జనాభాపరంగా ముందు వరుసలో ఉంటుంది. ఈ జనాభాలో కూడా మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి కుటుంబాలకు సొంత కారు అనేది ఓ కల. కాబట్టి ఇలాంటి మధ్యతరగతి ప్రజలను ఆకట్టుకునేందుకు అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీలు అయిన టాటా మోటర్స్, మారుతీ సుజుకీ కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను రిలీజ్ చేశాయి. ముఖ్యంగా టాటా టియాగోతో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పోటీ పడుతుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు కార్ల మధ్య ఉన్న ప్రధాన తేడాలను తెలుసుకుందాం. టాటా టియాగో బేస్ వేరియంట్ ధర రూ.5.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ బేస్ వేరియంట్ ధర రూ.6.60 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. అయితే టాటా టియాగో, మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ రెండూ అధునాతన ఫీచర్లతో అందుబాటులో ఉన్నాయి. టాటా టియాగోలో 10.25 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ ఇతర ఫీచర్లు ఉన్నాయి. అయితే వ్యాగన్ ఆర్‌లో సెమీ-డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 8 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత విషయానికి వస్తే టాటా మోటార్స్ టియాగో కారులో ముందు భాగంలో ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, ఈఎస్‌సీ, ట్రాక్షన్ కంట్రోల్, ఇతర భద్రతా లక్షణాలతో ఆకట్టుకుంటుంది. ఈ కారు గ్లోబల్ ఎన్‌సీఏపీలో ఫోర్ స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. మరోవైపు మారుతి సుజుకీ వ్యాగన్ ఆర్ ఇటీవల ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణిక లక్షణంగా అప్ డేట్ చేసింది. అలాగే ట్రాక్షన్ కంట్రోల్, ఏబీఎస్, ఈఎస్‌సీ వంటి ఫీచర్లు కూడా ఉన్నాయి. టాటా టియాగోలో 1.2 ఎల్ ఇన్‌లైన్ త్రీ-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. అందువల్ల 82 బీహెచ్‌పీ శక్తిని 113 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ఫైవ్-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తుంది. అలాగే ఈ కారు ఇంజన్ సీఎన్‌జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మరోవైపు వ్యాగన్ ఆర్ కొనుగోలుదారులు 1.0 ఎల్ ఇన్లైన్ మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ లేదా 1.2 ఎల్ ఇన్లైన్ నాలుగు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ నుంచి నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. రెండు ఇంజన్లు 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్‌తో వస్తాయి. అయితే సీఎన్‌జీ ఎంపిక మాత్రం 1.0 ఎల్ ఇంజిన్‌తో మాత్రమే అందుబాటులో ఉంది.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

మారుతి సుజుకి వ్యాగన్ ఆర్, టాటా టియాగో రెండూ భారతీయ కొనుగోలుదారుల ప్రసిద్ధ ఎంపికలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులు మరింత భద్రత, మెరుగైన ఫీచర్లను కోరుకుంటే టాటా టియాగోను పరిగణించడం ఉత్తమమని పేర్కొంటున్నారు. ప్రాధాన్యత విశ్వసనీయత, ఇంజిన్ మెరుగుదల, ఇంధన సామర్థ్యం గురించి కారును కొనుగోలు చేసే వారైతే మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌ను ఎంచుకోవచ్చని పేర్కొంటున్నారు.

# శుక్రవారం రోజు మహాలక్ష్మి లకు గుడ్ న్యూస్.. దిగివచ్చిన పసిడి, వెండి ధరలు..

## నేటి ప్రధాన నగరాల్లో ఎలా ఉన్నాయంటే..

అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం, 90 రోజుల పాటు సుంకాలను తగ్గించడానికి అమెరికా, చైనా మధ్య కుదిరిన ఒప్పందం వాణిజ్య యుద్ధ భయాలను తగ్గించింది. అదే సమయంలో భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల రిస్క్ ఉన్న ఈక్విటీలకు పెట్టుబడిదారుల డిమాండ్ కూడా పెరిగింది. దీని కారణంగా బంగారం డిమాండ్ తగ్గింది. వారం రోజుల్లో బంగారం ధర 3 శాతం తగ్గింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో నేటి (మే 16 వ తేదీ) శుక్రవారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. ఈరోజు బులియన్ మార్కెట్లో బంగారం ధర ధర 24 క్యారెట్ల బంగారం గ్రాముకురూ.9,392 , 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ. 8,609లుగా ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య పట్టణాల్లో ఈ రోజు పసిడి ధర ఎలా ఉందో తెలుసుకుందాం.. హైదరాబాద్ కి ఈ రోజు 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములకు రూ. 86090 ఉంది. మేలిమి బంగారం అయిన 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు ఈ రోజు రూ.93,920 ఉంది. ఇంచుమించి ఇవే ధరలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని ప్రధాన నగరాలైన వరంగల్, నిజామాబాద్, పొద్దుటూరు, రాజమండ్రి, విశాఖ, విజయవాడల్లో ఉంటాయి.

**రోజూ ఓం పఠించినా, ఓం కార శబ్దం విన్నా ఎన్ని ప్రయోజనాలో తెలుసా**

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో మే 16 తేదీన బంగారం ధరలు**



చెన్నై లో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 86090గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.93920 ఉంది. దేశ రాజదాని ఢిల్లీ మినహా ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన దేశ ఆర్ధిక రాజధాని ముంబై, కోల్‌కతా, కేరళం, బెంగళూరులో కూడా కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో మార్కెట్ మాత్రం పసిడి ధర అన్ని చోట్ల కంటే కొంచెం ఎక్కువ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ రోజు 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 86240 ఉండగా.. 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.94070 ఉంది

**దేశ వ్యాప్తంగా వెండి ధరలు:**

బంగారం బాటలో నడుస్తూ వెండి ధరలు కూడా వరుసగా నాలుగో రోజు తగ్గుదల కొనసాగాయి. కిలోకు రూ.100 తగ్గి రూ.1,07,900కి చేరుకుంది. గత మార్కెట్ సెషన్‌లో వెండి కిలోకు రూ.1,08,000 వద్ద ముగిసింది. బంగారం సంవత్సరాలుగా ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా ఒక అద్భుతమైన హెడ్జ్‌గా ఉంది. దీంతో ప్రస్తుతం సురక్షితమైన పెట్టుబడి అంటే బంగారం, వెండి అని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధర ఆల్ టైం హైకి చేరుకున్నా వాటికి ఉన్న డిమాండ్ తగ్గడం లేదు. అయితే ఇప్పుడు ఇచ్చిన సమాచారం మా పాఠకుల ప్రయోజనాల కోసం మాత్రమే. ఈ బంగారంమ వెండి ధరలు ఈరోజే నవీకరించబడ్డాయి.

# డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన ముఖేష్ అంబానీ.. ఎందుకో తెలుసా...?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం సౌదీ అరేబియా, ఖతార్, యుఎఇలలో పర్యటిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడితో సౌదీ అరేబియా ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద రక్షణ ఒప్పందంలో 142 బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసింది. ఇంతలో సౌదీ అరేబియా అమెరికాలో సాంకేతిక రంగంలో 600 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. దీని తరువాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖతార్ రాజధాని దోహా చేరుకున్నారు. అక్కడ ఆయన ఖతార్, అమెరికా మధ్య అనేక ఒప్పందాలు చేసుకున్నారు. ఇంతలో భారతదేశపు అతిపెద్ద వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ దోహాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఖతార్‌తో ముడి చమురు వ్యాపారం చేస్తుంది. ఖతార్, సౌదీ అరేబియా, యుఎఇలలో రిలయన్స్ వ్యాపారం ఎంతో పెద్దది.

**రిలయన్స్ రిటైల్‌లో పెట్టుబడి:**

రిలయన్స్ ఇండస్ట్రీస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్‌లో 1 శాతం వాటా కోసం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రూ.8,278 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ పెట్టుబడి కోసం రిలయన్స్ రిటైల్ ద్వారా 6.86 కోట్ల ఈక్విటీ షేర్లు కేటాయించారు. ఈ విధంగా రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్‌లో 0.99 శాతం వాటాను కొనుగోలు చేసింది. గత నెలలో జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సమావేశంలో ముఖేష్ అంబానీ మాట్లాడుతూ.. ప్రధాన ప్రపంచ వ్యూహాత్మక, ఆర్థిక పెట్టుబడిదారులు రిలయన్స్ రిటైల్‌పై ఆసక్తి చూపుతున్నారని అన్నారు. వాటాదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడితే, ప్రస్తుత వాల్యుయేషన్ ఆధారంగా దేశంలోని టాప్ నాలుగు లిస్టెడ్ కంపెనీలలో ఒకటి అవుతుందని అన్నారు. మూడేళ్లలోపు రిలయన్స్ రిటైల్ విలువ రెట్టింపు అయిందని అంబానీ అన్నారు.

**రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ విలువ:**

రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ రెండేళ్లలో తన విలువను రెట్టింపు చేసిందని ముఖేష్ అంబానీ చాలాసార్లు చెప్పారు. ఈ విధంగా ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ రూ. 8,278 కోట్లు (ఒక బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టింది. అలాగే ప్రతిగా దానికి 1 శాతం వాటా ఉంది. అటువంటి పరిస్థితిలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. 2020లో, 10.09 శాతం వాటా కోసం గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ నుండి రూ.47,265 కోట్లు (సుమారు 6.4 బిలియన్లు) సేకరించింది. దీనితో కంపెనీ విలువ రూ.4.2 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆ సమయంలో ఆ కంపెనీ సిల్వర్ లేక్, కెకెఆర్, ముబాదలా, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, జిఐసి, టిపిజి, జనరల్ అట్లాంటిక్, సౌదీ అరేబియా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ నుండి దాదాపు 57 బిలియన్ డాలర్ల విలువతో నిధులు సేకరించింది. అదే సమయంలో, %==ూ% భారత మార్కెట్లో అనేక అంతర్జాతీయ బ్రాండ్ల ఫ్రాంచైజీ హక్కులను పొందడం ద్వారా మరియు కంపెనీలను కొనుగోలు చేయడం ద్వారా ఇక్కడ తన వ్యాపారాన్ని దూకుడుగా విస్తరించింది. అంతేకాకుండా, ఇది మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో పెట్టుబడి పెడుతోంది మరియు జర్మన్ రిటైల్ మేజర్ మెట్రో క్యాష్ %ఢ%

# సాలరీ అకౌంట్‌తో ఎన్ని ప్రయోజనాలు ఉంటాయో తెలుసా..?



చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు.

**సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు:**

ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు.

**ఓవర్‌డ్రాఫ్ట్:**

సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు.

**బీమా కవరేజ్:**

చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.

**ఉచిత సేవలు:**

చాలా బ్యాంకులు జీతం ఖాతాలపై వంటి సేవలను ఉచితంగా అందిస్తున్నాయి. దీన్ని ఉపయోగించడానికి మీరు ఎటువంటి ఛార్జీ లేదా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.

**తక్కువ వడ్డీకి రుణం:**

మీకు జీతం ఖాతా ఉంటే చాలా బ్యాంకులు తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందిస్తాయి. దీనికి కారణం ఆ వ్యక్తి జీతం ప్రతి నెలా అతని ఖాతాలోకి వస్తుంది. అంటే వారికి స్థిరమైన ఆదాయం ఉంటుంది. స్థిరమైన ఆదాయ వనరు ఉన్న వారికి బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఇష్టపడతాయి. దీనితో పాటు ఆ వ్యక్తి ఇప్పటికే రుణం తీసుకుని ఉంటే, అతని జీతంలో 35%-40% కంటే ఎక్కువ ఉండకూడదు

# నాలుగు కోట్ల ఇళ్లకు ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** ప్రధాన మంత్రి ఆవాస యోజన కింద, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలు , తక్కువ ఆదాయ వర్గాలతో సహా పట్టణ పేదలకు 4 కోట్ల ఇళ్ళు నిర్మించాలని ప్రతిపాదించబడింది.. 25.11.2025 లోపు స్వంత స్థలం ఉన్న వారు గానీ, స్వంత స్థలం లేని వారు గానీబీ మరియు బేస్ మెంట్ , లింటల్ లెవెల్ వరకు నిర్మితం అయి గానీ , కాక పోయిన గానీ ఇండ్ల కొరకు లిధరఖాస్తు లను సంబంధిత సచివాలయం లో ఇంజనీరింగ్/వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద ధరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హులైన ప్రతి ఒక్కరు ఇది గమనించి అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవచ్చు.

సూచనలు :

1. ఇంత వరకు మీ రేషన్ కార్డు లో ఉన్న ఏఒక్కరికి ఇల్లు లేని యడల అప్లై చేసుకోవచ్చు.
2. కుటుంబ సంవత్సా ఆదాయం 18 లక్షలకు మించకూడదు.
3. ఇంతకు ముందు అప్లై చేసి ఇల్లు రానివారు, వారి అప్లికేషన్ ప్రియారిటీ స్టేటస్ సచివాలయం లో చేసుకొని, వారి సూచన మేరకు దరఖాస్తు చేసుకోవాలి.

# ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట నూతన కమిటీకి అభినందనలు: కొప్పుల వేణారెడ్డి





**సూర్యపేట జిల్లా ప్రతినిధి , నవంబర్ 18 (అఖండ భూమి న్యూస్):** మీడియా రంగంలో నానాటికి సంభవిస్తున్న ఆధునిక నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని పత్రికలు, చానళ్లు జర్నలిజం విలువలు పెంపొందించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట నూతన కమిటీ సభ్యులు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. "ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట" నూతన కమిటీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందించిన సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ప్రెస్ క్లబ్ కు సహాయసహకారాలు అందిస్తానన్నారు. తమ రేటింగ్ ల కొరకు వాస్తవ సమాచారాన్ని అవాస్తవాలుగా వక్రీకరించవద్దని, నిజాలను నిష్పక్షపాతంగా మీడియాలో ప్రతిబింబించేలా వార్తలు రాయాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తేవాలని చెప్పారు. మీడియా రంగంలో వస్తున్న నూతన వరవడి ప్రకారం జర్నలిస్టులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని సూచించారు. ది ప్రెస్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు నాయిని శ్రీనివాసరావు ను సన్మానించారు. నూతన కమిటీ లో పదవులు పొందినవారు ఎల్లప్పుడూ తమకు అందించిన బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని, జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని అభిలాషించారు.

# పత్తి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

టిహెచ్ ఆర్ కు వినతిపత్రం అందజేసిన పత్తి రైతులు....



**ఆలేరు నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పండించిన పత్తిని అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారిలను మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, ఆలేరు మండలాలకు చెందిన పత్తి రైతులు హైదరాబాదు నుండి వరంగల్ కు పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు వెళ్తున్న వారిని మార్గమధ్యంలోని ఆలేరు సాయిబాబా గుడి సమీపంలోని జాతీయ రహదారి 163 పై యాదగిరిగుట్ట సింగిల్ విండో చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, లేరు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, యాదగిరిగుట్ట టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కొడే మహేందర్ ల నేతృత్వంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో పత్తి, వరి ధాన్యం రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోలేని దయనీయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారని ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంత రైతాంగని ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వారు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, కుండె క్రాంతి, శ్రీశైలం, బొల్లెపల్లి సత్తిబాబు, కర్ణాకర్, ఆరే రాజు, కుండే శ్రీకాంత్, గీసే బాబు, పంజాల సురేష్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....



**యాదగిరిగుట్ట నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని పరిశీలించారు. డాక్టర్స్ హాస్పిటల్ సిబ్బంది సక్రమంగా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయపాలన పాటించి, హాస్పిటల్కు వచ్చే రోగులకు సమయానికి వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఓపి రిజిస్టర్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆయన వైద్య అధికారులకు సూచించారు.....

# మావోయిస్టు కేంద్ర నాయకులు హిడ్మా మృతి....



**హైదరాబాద్ నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకులు హిడ్మా మరణించారు. మంగళవారం నాడు అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుపల్లిలో పోలీసులు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో హిడ్మాతో పాటు ఆయన సతీమణి, నలుగురు మరణించినట్లు ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు జరిగిన ఎదురుకాల్పులలో ఎక్స్చేంజ్ ఆఫ్ ఫైర్ లో ఆరుగురు మావోయిస్టులు మరణించారని స్పష్టం చేశారు. కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్. ఆంధ్రప్రదేశ్, చతిస్గడ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాలలో మావుల కదిరికాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నామని అన్నారు.....

# మహిళ జర్నలిస్టులకు ఉండగా ఉంటాం....

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనర్ హామీ...







**హైదరాబాద్ నవంబర్ 18. (అఖండభూమి న్యూస్):** మహిళా జర్నలిస్టులపై ఆన్లైన్లో వస్తున్న బెదిరింపులు, దుర్భాషలపై కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు సహా పలువురు మహిళ జర్నలిస్టులు మంగళవారం నాడు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి ఫిర్యాదు సమర్పించారు. తమపై జరుగుతున్న నిరంతర ట్రోలింగ్, బెదిరింపులు, వేధింపులు, అసభ్య దాడుల వివరాలను ఈ సందర్భంగా కమిషనర్ కు అందజేశారు. రోలింగ్ వీడియోలు చూపించిన జర్నలిస్టులు. జర్నలిస్టుల ప్రతినిధి బృందం రోలింగ్ స్వరూపాన్ని చూపించే అనేక వీడియోలను కమిషనర్ కు చూపించారు. పలు సోషల్ మీడియా హ్యాండ్లు నిరంతరం విద్వేషా వ్యాఖ్యలు, అసభ్య పోస్టులు, దాడులు చేస్తూ మహిళా జర్నలిస్టులను అవమానించాలని, పెట్టాలని చూస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. సజ్జనార్ అందుబాటులో ఉన్న లింకులు, స్క్రీన్ షాట్ లు, వీడియోలను తన కార్యాలయానికి ఇవ్వాలని కోరారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559